


www.aksharamtelugudaily.com

# సుభం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 7 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 261 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పంచాయతీ ఎన్నికలకు కసరత్తు



# రేవంత్‌రెడ్డి అనే నేను..

-నేడే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం
-మధ్యాహ్నం 1.04 గంటలకు ఎల్బీ స్టేడియంలో.. రేవంత్‌తోపాటు పలువురు మంత్రులు
-తొలి సంతకం 6 గ్యారెంటీల అమలుపైనే.. సోనియా, ఖర్గే, ప్రియాంక, రాహుల్ రాక
-సిద్ద రామయ్య, డీకే శివకుమార్, సీపీఐ జాతీయ నాయకత్వం కూడా..
-తెలంగాణ అమరుల కుటుంబాలకూ ఆహ్వానం
-సీఎంగా రేవంత్ ప్రమాణ స్వీకారంపై రాజ్‌భవన్‌కు టీపీసీసీ అధికారిక లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 1.04 గంటలకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డితోపాటు 9 నుంచి 11 మంది మంత్రులు ప్రమాణం చేసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ఇంకా మిగిలి ఉండే మంత్రి పదవుల భర్తీపై నిర్ణయాధికారాన్ని రేవంత్‌రెడ్డికే వదిలి పెడతారని ప్రచారం జరుగుతోంది. తొలి విడతగా గురువారం మంత్రులుగా ప్రమాణం చేయనున్న వారిలో మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. లేదా ఆయన సతీమణి పద్మావతిరెడ్డి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, సీతక్క, షబ్బీర్ అలీ, పొన్నం ప్రభాకర్ తదితరుల పేర్లు వినిపిస్తున్నాయి. వీరితోపాటు దామోదర్ రాజనర్సింహ,



## వాయుగుండంగా బలహీనపడిన
# మిగ్‌జాం తుఫాను



**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్‌జాం తుఫాను వాయుగుండంగా బలహీనపడింది. ఈ వాయుగుండం బుధవారం మధ్యాహ్నం అల్పపీడనంగా మారింది. మిగ్‌జాం ప్రభావంతో ఏపీలో వర్షాలు కురుస్తున్నాయి. మరో 24 గంటల పాటు కోస్తాంధ్ర, రాయలసీమతో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురువనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.
ఆంధ్రప్రదేశ్‌లో మిగ్‌జాం తుఫాను బీభత్సం సృష్టించింది. తుఫాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి సీతారామారాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం పరదానిపుట్టు వంతెనపై వరదనీరు భారీగా ప్రవహిస్తోంది. దీంతో 50 గ్రామాల ప్రజల రాకపోకలకు అడ్డంకిగా మారింది. భారీ వర్షాలు, ఈదురుగాలులకు బాపట్ల జిల్లా చినగంజాం, మర్టూరు, యద్దనపూడి మండలాల్లో మంగళవారం మధ్యాహ్నం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. తుఫాను దెబ్బకు నెల్లూరు డివిజన్ పరిధిలో 250 కిమీ, కావలి డివిజన్‌లో 170 కిమీ మేర ఆర్అండ్‌బీ రహదార్లు దెబ్బతిన్నాయి.


## తెలంగాణలో 82 మంది ఎమ్మెల్యేలపై
# క్రిమినల్ కేసులు..

కాంగ్రెస్ నుంచే 51 మంది




## తగ్గిన విద్యుత్తు
# డిమాండ్

ఒక్క రోజులో తగ్గిన 1200 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్



# ప్రతిపక్ష పాత్రలో రాణిస్తాం

ప్రజల గొంతుకై నిలుస్తాం
ఓటుకు రూపాయి ఇవ్వలేదు.. మందు పోయలేదు
అధికారం రాలేదనే బాధ, ఆరాటం లేదు
తాత్కాలికమైన స్పీడ్ బ్రేకర్ మాత్రమే: కేటీఆర్
రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు నివాళి

**రాజన్న సిరిసిల్ల, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
అధికారం రాలేదని బాధగానీ, ఆరాటంగానీ లేదని, ఇచ్చిన ప్రతిపక్ష పాత్రలో రాణిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత తొలిసారిగా బుధవారం సిరిసిల్లకు వచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు కేటీఆర్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సిరిసిల్లలో ఓటుకు రూపాయి ఇవ్వను, మందు పోయను అని అన్నమాట నిలబెట్టుకున్నానని, తన విశ్వాసాన్ని నియోజకవర్గ ప్రజలు నిలబెట్టి గెలిపించారని ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు ఇచ్చిన కొత్త పాత్రలో విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, గతంలో రెండుసార్లు అవకాశం, అ?ధికారం ఇచ్చారని అందుకు వినమ్రంగా రుణపడి ఉంటామని అన్నారు. ప్రతిపక్ష పాత్రలో ప్రజల గొంతుకై నిలబడుతామని చెప్పారు. అధికారంలోకి రావడానికి పాలకపక్షం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నిలబెట్టుకోకపోతే ప్రజల తరఫున గొంతు విప్పుతామన్నారు. తెలంగాణకు ఉన్న ఒకే ఒక గొంతుకు కేసీఆర్, బీఆర్ఎస్ అని, ప్రజలు ఈ పార్టీని వదులుకోరని అన్నారు. ఇది కేవలం తాత్కాలికమైన స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని, వచ్చిన ప్రభుత్వం వైపు ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో అనుకోని ఫలితాలు రావడం సహజం అని, ఆశించిన ఫలితం రానందున నిరాశ ఉంటుందని ఆయన అన్నారు.



## సినీ నటుడు జగదీశ్
# అరెస్టు

కోర్టులో హాజరుపర్చిన పోలీసులు



## స్ట్రాంగ్‌రూంలో
# ఈవీఎంలుభద్రం

45 రోజుల తర్వాత ఐదేండ్ల పాటు ఎన్నికల సంఘం ఆధీనంలోకి..



## ఆర్టీసీకి ఎన్నికల ఆదాయం
# రూ.24 కోట్లు




**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు టీఎస్ఆర్టీసీకి బాగా కలిసొచ్చాయి. ఈ ఎన్నికల సందర్భంగా అక్టోబర్ 9 నుంచి నవంబర్ 29 వరకు వివిధ రాజకీయ పార్టీలకు 10,587 బస్సులను అద్దెకు ఇవ్వడం ద్వారా ఏకంగా రూ.24.13 కోట్లకుపైగా ఆదాయం వచ్చింది.ఎన్నికల సభలకు జనాన్ని తరలించేందుకు

# రేవంత్‌రెడ్డి అనే నేను..

గడ్డం వివేక్, తుమ్మల నాగేశ్వరరావు, పి.సుదర్శన్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్లపై కూడా చర్చ జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి పదవి ఎవరికీ ఇచ్చే అవకాశాలు లేవని కూడా చర్చ జరుగుతోంది. ప్రస్తుతానికి ఒక కుటుంబంలో ఒకే పదవి సూత్రాన్ని పాటించాలని పార్టీ అధిష్ఠానం సూచించినట్లు సమాచారం. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు ఉత్తర్వులపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేయనున్నారు. అలాగే రజని అనే దివ్యాంగురాలికి తొలి ఉద్యోగాన్ని ఇస్తూ ఫైలుపై సంతకం చేయనున్నారు. రజిని ఈ ఏడాది అక్టోబరు 17న గాంధీభవన్‌కు వచ్చి.. తాను పీజీ చేసినా ఇంతవరకు ఉద్యోగం రాలేదని, దివ్యాంగురాలిని కావడంతో ప్రయివేటు ఉద్యోగం కూడా ఎవరూ ఇవ్వడంలేదని రేవంత్‌రెడ్డికి చెప్పుకొని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి ఉద్యోగం ఆమెకే ఇస్తానని మాటిచ్చారు. ఆ మేరకు ఇప్పుడు సీఎంగా ప్రమాణ స్వీకార మహోత్సవం సాక్షిగా ఆమెకు ఉద్యోగ మంజూరు పత్రాన్ని ఇచ్చి.. మాట నిలబెట్టుకోనున్నారు. సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత ప్రజలనుద్దేశించి చేసే ప్రసంగంలో.. ప్రభుత్వం ఎలా ఉండబోతుందన్న దానిపై విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ అగ్రనేతల రాక..

సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంకగాంధీ హాజరు కానున్నారు. గురువారం ఉదయం ప్రత్యేక విమానంలో వారు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. వీరితోపాటు కర్ణాటక సీఎం సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు కూడా ఈ కార్యక్రమానికి రానున్నారు. వాస్తవానికి మంగళవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న రేవంత్‌రెడ్డి.. బిజీ బిజీగా గడిపారు. మంగళవారం ఢిల్లీ రాగానే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, తెలంగాణ పరిశీలకుడు డీకే శివకుమార్‌తో చర్చలు జరిపారు. బుధవారం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆ తర్వాత పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలుసుకుని మంత్రివర్గ జాబితా గురించి చర్చించారు. అనంతరం పార్టీ అగ్రనేత సోనియాగాంధీ నివాసానికి వెళ్లి అక్కడే సోనియా, రాహుల్, ప్రియాంకలతో చర్చలు జరిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా వీరందరినీ ఆహ్వానించారు. రేవంత్ ప్రమాణ స్వీకారానికి వెళుతున్నారా? అంటూ పార్లమెంటు హాల్లో సోనియాను మీడియా ప్రశ్నించగా, 'వెళ్లే అవకాశం ఉంది' అని సమాధానమిచ్చారు.

పలువురు ప్రముఖులకు ఆహ్వానం..

ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ సీఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, తమిళనాడు సీఎం స్టాలిన్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు తదితరులకు ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా ఆహ్వానాలు పంపారు. పలువురు రేవంత్‌రెడ్డి సహచర ఎంపీలు, అందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకూ ఆహ్వానాలు పంపారు. మరోవైపు రాష్ట్రంలోని అన్ని పార్టీల రాష్ట్ర అధ్యక్షులకూ ఆహ్వానాలు వెళ్లాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కేంద్ర మాజీ మంత్రి, చిదంబరం, మీరా కుమార్, కురియన్, షిండే తదితరులకూ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానాలు వెళ్లాయి. వీరితోపాటు తెలంగాణ కోసం ఆత్మార్పణ చేసుకున్న అమరుల కుటుంబాలను, ఉద్యమకారులు, మేధావులనూ ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. వారి కోసం సభికుల్లో ప్రత్యేకంగా కుర్చీలు కేటాయించారు. టీజేఎస్ అధినేత కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులనూ ఆహ్వానించారు. కాగా, సీఎంగా రేవంత్ ప్రమాణ స్వీకారానికి సంబంధించి అన్ని ఏర్పాట్లనూ టీపీసీసీ పూర్తి చేసింది. స్టేడియంలో మూడు వేదికలను ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికపై రేవంత్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుంది. దానికి కుడివైపు వేదికపైన పార్టీ ఎమ్మెల్యేలు 64 మంది ఆసీనులు కానున్నారు. ఎడమ వైపు వేదికపైన ప్రత్యేక ఆహ్వానితులు కూర్చుంటారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీగా పార్టీ నేతలు, కార్యకర్తలు తరలి వస్తారని అంచనాతో ఉన్న టీపీసీసీ.. దానికి తగిన ఏర్పాట్లు చేసింది.

ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చి.. మళ్లీ వెనక్కి

అధిష్ఠానం పెద్దలను కలిసి.. తన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించేందుకు ఢిల్లీకి వెళ్లిన రేవంత్‌రెడ్డి.. బుధవారం మొత్తం బిజిబిజీగా గడిపారు. అధిష్ఠానం పెద్దలతో చర్చలు, ఆహ్వానాలు పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు బయలుదేరిన రేవంత్.. విమానాశ్రయం దాకా వచ్చిన తర్వాత పార్టీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే నుంచి పిలుపు వచ్చింది. దీంతో రేవంత్ వెంటనే వెనుదిరిగి వెళ్లి ఠాక్రేతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆయనతో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ పర్యటనలో రేవంత్‌రెడ్డి వెంట బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, సీనియర్ నేత షబ్బీర్ అలీ ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు కసరత్తు

**రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేయాలని**
**కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం**
**ఫిబ్రవరి 1తో సర్పంచుల పదవీకాలం పూర్తి**
**ఎన్నికలు ఇప్పుడా.. 'పార్లమెంటు' తర్వాతా?**
**కొత్త సర్కారు నిర్ణయంపై ఎదురుచూపు**

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
సర్పంచుల పదవీ కాలం వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న ముగియనుంది. అంటే మరో 55 రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరాల కోసం జిల్లాల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లకు లేఖ పంపారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ల ఎంపిక, పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ సిస్టమ్ (పీపీఆర్ఎస్) సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లో వివరాల నమోదు వంటి వాటిపై కలెక్టర్లకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ నెల 30లోపు ఈ కసరత్తు పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముందస్తు ఏర్పాట్లు మాత్రమే చేస్తున్నామని, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలనేది కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం నిర్ణయించాల్సి ఉంటుందని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు.

మార్చి, ఏప్రిల్ నెలల్లో పార్లమెంటు ఎన్నికలు జరగాల్సి ఉంది. దీన్ని బట్టి గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్ణీత సమయం ప్రకారం జనవరి, ఫిబ్రవరిలో జరగకపోవచ్చని, మే, జూన్‌లో చేపట్టవచ్చన్న వాదన రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. కొత్త సర్కారు తీసుకునే నిర్ణయం కోసం గ్రామీణ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎదురుచూస్తున్నారు. కాగా, రాష్ట్రంలో గత మూడున్నరేళ్లలో 6,117 సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పోస్టులు ఖాళీ ఏర్పడినప్పటికీ బీఆర్ఎస్ సర్కారు ఉప ఎన్నికలకు మొగ్గు చూపలేదు. దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయి. సర్పంచ్, ఎంపీటీసీల స్థానాలు ఖాళీగా ఉండటంతో ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొత్త ప్రభుత్వంలోనైనా ఇటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని గ్రామీణులు డిమాండ్ చేస్తున్నారు.

# స్ట్రాంగ్‌రూంలో ఈవీఎంలు భద్రం

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికలు సజావుగా ముగిసాయి. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు ఎన్నికల క్రతువు ముగించారు. అయితే ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం తేల్చిన ఈవీఎంలను మాత్రం పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూంలకు తరలించారు. ఈవీఎంలతో పాటు వీవీప్యాట్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు, వీవీ ప్యాట్లలోని స్లిప్పులు, మాక్‌పోల్ ధ్రువపత్రాలు, పీఓ డైరీ, టెండర్ బ్యాలెట్ పేపర్, తదితర ఎన్నికల సామగ్రిని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయా రిటర్నింగ్ అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచి తాళాలు వేసి సీల్ వేశారు.
ఈవీఎంల భద్రతకు ఎన్నికల సంఘం అధికారులు స్ట్రాంగ్ రూమ్‌లలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత 45 రోజుల పాటు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఈవీఎంలకు భద్రత కల్పిస్తారు. అనంతరం వాటిని ఎన్నికల సంఘానికి అప్పగించి గోదాంలకు చేర్చుతారు. ఆ తరువాత ఎన్నికల సంఘం నియమించిన ఇంజినీర్లు వచ్చి వాటిలోని డేటాను తొలగించి అవసరాన్ని బట్టి దేశంలో ఎక్కడైనా ఎన్నికలు జరిగితే అక్కడికి తీసుకెళ్లి ఉపయోగిస్తారు.

ఐదేండ్ల సమయంలో అవి కీలకం..
అభ్యర్థుల మధ్య ఎన్నిక పోటాపోటీగా జరిగినప్పుడు గోదాంలలో భద్రపరిచిన ఈవీఎంల కంట్రోల్ యూనిట్లు కీలకమవుతాయి. అతి తక్కువ ఓట్లతో ఓడిపోయిన అభ్యర్థులు ఎప్పుడైనా ఓట్లను మళ్లీ లెక్కించాలని న్యాయస్థానాలకు వెళ్లవచ్చు. అంతేకాదు ఓట్ల లెక్కింపు ముగిసిన తర్వాత గెలిచిన అభ్యర్థిపై ఓడిపోయిన వారు ఎప్పుడైనా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు సమయంలో ఏవైనా అవకతవకలు జరిగాయని సదరు అభ్యర్థులు భావించి న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. ఇలాంటి సందర్భాల్లో అభ్యర్థులకు న్యాయం చేయడానికి ఈవీఎంల కంట్రోల్ యూనిట్లలో నిక్షిప్తమైన ఓట్లను మళ్లీ లెక్కించాలని న్యాయస్థానం ఆదేశించవచ్చు. అలాంటి సందర్భాల్లో ఇవి కీలకమవుతాయి. ఏ నియోజకవర్గంలో ఫిర్యాదు అందితే దానికి సంబంధించిన కంట్రోల్ యూనిట్లలో ఓట్లను తక్షణమే లెక్కించడానికి వీలుగా అధికారులు ఈవీఎంలను భద్రపరిచారు.

**వాయుగుండంగా బలహీనపడిన**
# మిగ్‌జాం తుఫాను

రికార్డుస్థాయిలో కురిసిన వర్షాలు, 80-110 కిమీ వేగంతో వీచిన ఈదురు గాలులతో ఏపీలోని పట్టణాలు, పల్లెలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ప్రధాన రోడ్లపై మోకాళ్ల లోతుకు పైగా నీళ్లు ఉండడంతో చాలా ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. చాలా చోట్ల పంట పొలాల్లోంచి వరదనీరు వెళ్తోంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్ జిల్లాల్లో వర్షాలు..
మిగ్‌జాం తీవ్ర తుఫాను ప్రభావంతో ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్ జిల్లాల్లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షం కారణంగా పలు మండలాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, మిరప, వేరుశనగ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో తుఫాను ప్రభావంతో చేతికొచ్చే దశలో ఉన్న వరి పంట వర్షపు నీటిలో మునిగిపోయాయి. ఒకవైపు పంట కోతలు పూర్తయి కల్లాలు, రహదారుల పక్కన ఆరబోసిన ధాన్యం రాశులు వర్షపు నీటిలో తడిసి ముద్దయ్యాయి. ఖమ్మం, పాలేరు, వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల్లో దాదాపు అన్ని పంటలు వర్షాలతో దెబ్బతిన్నాయి. ప్రధానంగా పత్తి, మిర్చి పైర్లన్నీ వర్షపు నీటిలో తడిసిముద్దయ్యాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలో ఓ ఇంటి పైకప్పు కూలి భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందారు. అశ్వాపురం మండలం భీమవరంలో వర్షం, చలి కారణంగా 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి.

# జమ్మూకశ్మీర్ బిల్లులకు మద్దతిస్తాం : బీఆర్ఎస్ ఎంపీ నామా

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
జమ్మూకశ్మీర్ రిజర్వేషన్ (సవరణ) బిల్లుతో పాటు జమ్మూ కాశ్మీర్ రీఆర్గనైజేషన్ (సవరణ) బిల్లులకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ రెండు బిల్లులపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఎంపీ నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ లకు సంబంధించి దేశంలో జనగణన కార్యక్రమాన్ని సత్వరమే చేపట్టాలని నామా ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఎస్సీ రిజర్వేషన్ కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం 2014, నవంబర్ 29నే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు గుర్తు చేశారు. అప్పటి నుంచి ఈ బిల్లు కేంద్రం వద్దనే పెండింగ్‌లో ఉందని ఆయన పేరొన్నారు. జమ్మూ కశ్మీర్ బిల్లులను ఆమోదించడం సమర్థనీయమే కానీ ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు సంబంధించి కేంద్రం వద్ద అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 153 కు పెంచాల్సి ఉండగా, ఇంతవరకు పెంచలేదని , ఈ అంశాన్ని త్వరితగతిన తేల్చాలని అన్నారు. అలాగే ఏపీకి సంబంధించి 175 అసెంబ్లీ స్థానాలను 225కి పెంచుతామని అన్నారని నామా పేరొన్నారు..

తెలంగాణలో బీసీలుగా ఉన్న వడ్డెర కులస్తులను ఎస్టీలుగా పరిగణిస్తూ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని నామా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. వీరు కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలుగా కొనసాగుతున్న అంశాన్ని ఆయన గుర్తు చేశారు. వారి సామాజిక ఆర్థిక అంశాలు, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వారిని ఎస్టీ జాబితాలో చేరుస్తూ నిర్ణయం తీసుకోవాలని నామా నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.



**సినీ నటుడు జగదీశ్**
# అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
జూనియర్ ఆర్టిస్టు ఫొటోలను రహస్యంగా తీసి.. బ్లాక్ మెయిల్‌కు పాల్పడి.. ఆమె ఆత్మహత్యకు కారకుడయ్యాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ సినీ నటుడిని పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై యాసిన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడకు చెందిన శ్రేష్ట తన భర్తతో విడాకులు తీసుకుంది. హైదరాబాద్‌కు వచ్చి సంగీత్‌నగర్‌లో ఓ అద్దె గదిలో నివాసముంటూ జూనియర్ ఆర్టిస్టుగా జీవనం సాగిస్తున్నది. ఒకే రంగం కావడంతో.. పుష్ప చిత్రంలో అల్లు అర్జున్ పక్కన సహాయ నటుడిగా పనిచేసిన కేశవ పాత్రధారి జగదీశ్ ప్రతాప్ బండారితో ఆమెకు పరిచయం ఏర్పడింది. కొంత కాలం వీరు కలిసి ఉన్నారు. ఆ తర్వాత విడిపోయారు. కొద్ది రోజులకే ఆమెకు మరో వ్యక్తి పరిచయమయ్యాడు. అయితే, గత నెల 27న సదరు జూనియర్ ఆర్టిస్టు ఆ వ్యక్తితో ఉండగా జగదీశ్ ఫొటోలు తీశాడు. వాటిని సోషల్ మీడియాలో పెడుతానంటూ ఆమెను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. అతడి వేధింపులతో గత నెల 29న ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. లోతుగా దర్యాప్తు చేయడంతో నటుడు జగదీశ్ ప్రతాప్ బండారి ఆమె ఆత్మహత్యకు కారకుడని తేల్చారు. బుధవారం అతడిని అరెస్టు చేసి విచారించగా, తప్పు ఒప్పుకున్నాడు. దీంతో జగదీశ్‌పై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

**ఆర్టీసీకి ఎన్నికల ఆదాయం**
# రూ.24 కోట్లు

ఈ బస్సులు మొత్తం 26,22,176 కి.మీ. దూరం తిరిగాయని, తద్వారా కిలోమీటర్‌కు సగటున రూ.92.05 చొప్పున ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. దీనితోపాటు పోలింగ్ సామాగ్రి, ఎన్నికల అధికారుల తరలింపునకు 4,006 బస్సులను అద్దెకు తీసుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషన్.. ఒక్కో బస్సుకు రోజూ రూ.20 వేల చొప్పున అద్దె చెల్లించినట్లు తెలిపారు.

**తెలంగాణలో 82 మంది ఎమ్మెల్యేలపై**
# క్రిమినల్ కేసులు..

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీకి తాజాగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో 82 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ వెల్లడించింది. సీరియస్ క్రిమినల్ కేసులు 59 మంది ఎమ్మెల్యేలపై ఉన్నట్లు తెలిపింది. ఈ వివరాలను అభ్యర్థుల ఆఫిడవిట్‌ల ఆధారంగా వెల్లడించినట్లు ఏడీఆర్ పేర్కొంది. 2018 ఎన్నికల ఆఫిడవిట్‌లను పరిశీలిస్తే 73 మంది ఎమ్మెల్యేలపై మాత్రమే క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి.
ప్రస్తుతం ఒక ఎమ్మెల్యేపై మర్డర్ కేసు ఉండగా, ఏడుగురిపై హత్యాయత్నం కేసులు నమోదైనట్లు వెల్లడించింది. ఇద్దరు ఎమ్మెల్యేలపై మహిళలను వేధించిన కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నుంచి గెలుపొందిన 64 మంది ఎమ్మెల్యేల్లో 51 మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్ నుంచి 19, బీజేపీ నుంచి ఏడుగురు, సీపీఐ నుంచి ఒకరు, ఎంఐఎం నుంచి నలుగురు ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లు ఏడీఆర్ రిపోర్టు వెల్లడించింది. సీరియస్ క్రిమినల్ కేసుల విషయానికి వస్తే.. కాంగ్రెస్ నుంచి 31 మంది, బీఆర్ఎస్ నుంచి 17 మంది, బీజేపీ నుంచి ఏడుగురు, సీపీఐ నుంచి ఒకరు, ఎంఐఎం నుంచి ముగ్గురు ఉన్నారు.

**తగ్గిన విద్యుత్తు**
# డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
తుఫాను ప్రభావం విద్యుత్తు డిమాండ్‌ను తగ్గించింది. ఒకే ఒక్క రోజులో సుమారు 1200 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ తగ్గడం విశేషం. మిగ్‌జాం తుఫాను కారణంగా దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణం చల్లబడింది. గృహ, వాణిజ్య రంగాలతోపాటు, యాసంగి వరి నార్లు పోస్తున్న నేపథ్యంలో.. వ్యవసాయరంగంలోనూ మోటర్ల వినియోగం చాలా వరకు తగ్గింది. ఒక్కసారిగా మూడు ముఖ్యమైన రంగాల్లో విద్యుత్తు వినియోగం తగ్గడంతో డిమాండ్ పడిపోయింది.
1200 మెగావాట్ల తగ్గుదల
రాష్ట్రంలో ఈ నెల 4న 10,264 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదవ్వగా.. 5న 9,079 మెగావాట్లకు తగ్గింది. ఒక్క రోజులో సుమారు 1200 మెగావాట్లు తగ్గింది. బుధవారం (ఈనెల 6న) మరింత తగ్గి 8,892 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. తుఫాను ప్రభావం ఈనెల 7 తరువాత తగ్గనుందని వాతావరణ శాఖ చెప్పడంతో.. విద్యుత్తు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. నిరుడు ఇదే సమయంతో పోల్చితే ఈ యేడాది విద్యుత్తు డిమాండ్ గణనీయంగా తగ్గింది.

# మేము కేసీఆర్ వెంటే

**బీఆర్ఎస్ ఎన్నారై నాయకులు**

**హైదరాబాద్, డిసెంబరు 6 (అక్షరం న్యూస్):**
'ఉద్యమ సమయం నుంచి మీ వెంటే ఉన్నాం.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మీ వెంటే ఉంటూ మీ నాయకత్వంలో ముందుకు వెళ్తాం'.. అని బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌తో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం తెలిపారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల తర్వాత వివిధ దేశాల్లో ఉన్న బీఆర్ఎస్ ఎన్నారై నాయకులు ఎర్రవల్లిలోని నివాసంలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.
ఎన్నారైగా పార్టీకి సేవలందించిన తనకు కేసీఆర్.. రాష్ట్ర కార్పొరేషన్ పదవి ఇచ్చి గౌరవించారని అనిల్ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పార్టీ పిలుపునిచ్చే అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటామని యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన బీఆర్ఎస్ ఎన్నారై ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-06(అక్షరం న్యూస్)**

భారత రత్న డా, బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జె ల్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, మహెూన్నత వ్యక్తి డా.బాబాసాహెబ్ అం బేద్కర్ అని అన్నారు. దేశంలోని అట్టడుగు, పేద వర్గాల ప్రజల కోసం ఆయ న ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి , సిబ్బంది హరీశ్, సురేశ్, దివ్య, కిరణ్మయి, మురళి, ప్రసాద్, అనిత తదితరులు పాల్గొన్నారు

## 2024 జనవరి 4,5,6 తేదీలలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /డిసెంబర్ :6**



ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యాసంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో 2024 జనవరి 4,5,6 తేదీలలో "2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహించబడుతున్నాయనీ , మాతృభాషా మాధుర్యాన్ని, గొప్పతనాన్ని వ్యాప్తి చేయడంలో భాగంగా 25 సాహిత్య ప్రక్రియలపై సదస్సులుంటాయనీ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, భాషాభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ప్రచారకార్యదర్శి డా.వాసరవేణి పరశురాం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శి డా.వాసరవేణి పరశురాం మాట్లాడుతూ ఆధిత్య విద్యాసంస్థలు ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో " మాతృభాష ఉనికి - కర్తవ్యాలు " సదస్సు నిర్వహించడంతోపాటు వ్యాస సంకలనం ముద్రించబడుతుందనీ కేశిరాజు రాంప్రసాద్ ముఖ్య సంచాలకులుగా, ర్యాలి ప్రసాద్ సంచాలకులుగా వ్యవహరిస్తారనీ తెలిపారు. డిసెంబర్ 15లోపు మాతృభాష పై వ్యాసాలు పంపాలన్నారు. "మాతృభాషా పరిరక్షణకు భాషోపాధ్యాయుల కర్తవ్యం", "మాతృభాషాద్వారా నైతిక విలువల పరిరక్షణ", "సాంకేతిక పరిజ్ఞానంతో మాతృభాషాభివృద్ధి", "సాహిత్యం మాతృభాష తులనాత్మకత" మొదలగు అంశాలపై 500ల పదాలతో ఎ4 సైజులో 3 పేజీలు మించకుండా సొంతరచననీ హామీపత్రం, చిరునామా, ఫోటోతో ఈ మెయిల్ %ఖంజూజూతీఖయిఖ2023 ఏస్త్రమిఖఅశ్రీ.ఎశీఎ% కు పంపాలనీ మూడింటికి బహుమతులుంటాయనీ ,సంకలనంలో ముద్రించబడుతాయన్నారు. ప్రతినిధులుగా పాల్గొనవచ్చునన్నారు. వివరాలకు 90007 34466, 94945 53425 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సభలలో డాక్టర్ గజల్ శ్రీనివాస్, కె.వి.వి సత్యనారాయణరాజు, చక్రావధానుల రెడ్డప్ప, డాక్టర్ కేశరాజు రాంప్రసాద్ , డా.ఎస్.ఆర్.ఎస్ కొల్లూరి, కొత్తగూడెం రాజేష్ గార్లు పాల్గొంటారనీ సుమారు 3000వేల మంది ప్రతినిధులు పాల్గొంటారనీ పరశురాం తెలిపారు.

ఈ సమావేశంలో తెలుగు మహాసభల ప్రచారకార్యదర్శి డా.వాసరవేణి పరశురాం, రచయిత దుంపెన రమేశ్, గజభీంకార్ అజయ్, మహమ్మద్ రిహాన్, దుంపెన సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా విద్యా అధికారి రమేష్



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-06(అక్షరం న్యూస్)**

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యా అధికారి రమేష్ అన్నారు.బుధవారంముస్తా బాద్ మండలంఆవునూర్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.పదో తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల భయం ఉండకూడదని శ్రద్ధగా చదివి మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచనలు చేశారు పలు ప్రశ్నలు వేసి వారి నుండి సమాధానం రాబట్టారు.అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశనం చేశారు. విద్యార్థుల స్వయం రక్షణ శిక్షణ తరగతులను పరిశీలించారు.వి తో సెక్టోరియల్ అధికారులు శైలజ, పద్మజ, ప్రధానోపాధ్యాయులు మద్దికుంట లక్ష్మణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/డిసెంబర్-06(అక్షరం న్యూస్)**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ముస్తా బాద్ మండల కేంద్రం లో అంబేద్కర్ సంఘము మండల అధ్యక్షుడు కాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . దళిత, ఉపాధ్యాయ , రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు..సమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు . భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మహా మేధావి అని కొనియాడారు.వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని పిలుపునిచ్చారు. అన్నగారికి నా వర్గాల వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలను ఎదుర్కొని అస్తిత్వ ఉద్యమాలకు ఊపిరి పోసి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంపల్లి శ్రీనివాస్,పెద్ది గారి శ్రీనివాస్,సుంచు మల్లయ్య.ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ ఒరుగంటి తిరుపతి, ఎల్సాని దేవయ్య, బుర్ర రాములు గౌడ్.చిన్తోజు బాలయ్యరఘు పతి,మెంగని మనోహర్,దుబ్బాక రాజు.దీటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు .



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-06(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా డా బీ అర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాయకపోతే ఈరోజు సమాజంలో ఇంత స్వేచ్ఛగా తిరిగే వారం కాదు అన్నారు.ఈరోజు ఈ పదవులు అనుభవిస్తున్నాము అంటే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఓటు హక్కు వల్లనే అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేకుంటే ఎన్నో అణచివేతలకు గురయ్యే వారము అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి ఆశయాలను నెరవేరుస్తూ వారు చూపిన మార్గంలో నడుస్తాముఅన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సెవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల కే కాక ప్రతి ఒక్కరికి ఆయన చూపిన దిశా నిర్దేశం ఒక గీటురాయి వంటిదని, ఇటువంటి మహామనిషి మన దేశంలో పుట్టడం భారత జాతి కి గర్వకారణమని అన్నారు . ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలు పాటించి భారతావని ప్రతిష్టను మరింతగా ఇనుమడింప జేయాలని కోరారుఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, బీసీ సెల్ అధ్యక్షులు శీల ప్రశాంత్ ,ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాళ్ళ విజయ్ రెడ్డి, సోషల్ మీడియా మండల ఇంఛార్జీ ఎదునూరి భానుచందర్, సీనియర్ నాయకులు వేలుముల రాంరెడ్డి, దీటి నర్సింలు మాధసు అనిల్, ఉచ్చిడి బాల్ రెడ్డి, అన్నం శ్రీధర్ రెడ్డి, సారుగు రాకేష్, సద్ది మధు, మిడిదొడ్డి భాను, అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి గోడ కూలి దంపతుల మృతి బాధాకరం...తుంబూరు

### చెరువు మాదారంలో దయాకర్ రెడ్డి నివాళి..

### దహన సంస్కారాలకు రూ.లక్ష అందజేత..





**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)**

నేలకొండపల్లి: రెండు రోజులుగా కురిసిన వర్షాలతో చెరువు మాదారంలో నూకతొట్టి పుల్లారావు, లక్ష్మీల ఇల్లు దెబ్బతిని మంగళవారం రాత్రి మట్టి గోడ కూలి మీద పడడంతో ఇంట్లో నిద్రిస్తున్న ఆ దంపతులిద్దరూ దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం వారి మృతదేహాలను సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిచౌంగ్ తుపానుతో పడుతున్న వానలకు మట్టిల్లు దెబ్బతిని ఇలా జరిగిందని, నిరుపేదలు చనిపోయారని స్థానికులు వివరించారు. స్పందించిన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ దుర్ఘటన బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అండగా ఉంటారని అభయమిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అభయమిచ్చారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, సర్పంచ్ సుజాత ఎంపీటీసీ పుష్పలత, స్థానికులు కృష్ణారెడ్డి, రవి, చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాము, మరికంటి రమేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 6 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామ సర్పంచ్ మోతే రాజిరెడ్డి తండ్రి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం.దమ్మన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త ఆవునూరు దేవయ్య అసెంబ్లీ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ స్థానాలు రాకపోవడంతో మనస్తాపానికి గురై గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య,సర్పంచ్ బాల్య నాయక్ హనుమంత్ రెడ్డి, కమ్మరి రాజారాం,వంగ సురేందర్ రెడ్డి,అంబర్ నాయక్,మండలం నాయకులు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలు, ఈదురు గాలులు తో నష్టపోయిన రైతులకు ఎకరాకు ఇరవై ఐదు వేల పరిహారం అందించాలి..

### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పంటల పరిశీలన, వ్యవసాయ అధికారులకు వినతి ..



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)**

వైరా:-మిగ్ జాం తీవ్ర తుఫాను కారణంగా భారీ వర్షాలు, ఈదురు గాలులతో జిల్లా వ్యాప్తంగా పంటల కోత దశలో అన్నదాతలు నష్టపోయారు అని ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయలు పరిహారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మండలం లో తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను , వ్యవసాయ మార్కెట్ లో తడిసి ధాన్యం పరిశీలించారు అనంతరం వైరా డివిజన్ వ్యవసాయ అధికారి బాబురావు కు రైతు సంఘం ఆధ్వర్యంలో పంట నష్టం పై సమగ్ర సర్వే జరిపి రైతులకు ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయలు పరిహారం అందించాలి అని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మండలం లో ఇరవై వేల ఎకరాల్లో పంటలు మిగ్ జాం తుఫాన్ కారణంగా దెబ్బతిన్నాయి అని వేలాది కోట్ల రూపాయలు రైతులు నష్టపోతున్నారు అని అన్నారు వరి కోత దశలో నేల వాలింది, మిర్చి , మొక్కజొన్న పంట పూర్తిగా క్రిందకు పడిపోయింది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన బాధ్యత తీసుకొని ఎకరాకు ఇరవై ఐదు వేల రూపాయలు పరిహారం అందించాలి అని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర సర్వే వెంటనే జరపాలని రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించకపోతే రైతులను కదిలించి ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘంవైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ,సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,పైడిపల్లి సాంబశివరావు, రైతులు కామినేని రవి, కామినేని శ్రీనివాసరావు, మట్టూరిసత్యనారాయణ,చప్పిడి భాస్కర్, అయోధ్య, దొంతి బోయిన వీరభద్రం , దొంతి బోయిన గట్టమ్మ, యనమద్ది రామకృష్ణ,
నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-06(అక్షరం న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మంగళవారం మండలంలోని పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ముస్తా బాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు

అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు.

## ఇల్లు లేని పేద కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)**

గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన 10 కుటుంబాల దళితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వర్యంలో సుమారు 10 కుటుంబాల వారి ఇల్లు కూలి ప్రమాదం ఉన్నందునా వాటిని గమనించిన అన్నారుగూడెం గ్రామ సెక్రెటరీ పొరళ్ళ వేణు వారిని వెంటనే ప్రభుత్వ పాఠశాలలోకి తరలించి పునరావాసం కల్పించారు. ఈ సందర్భంగా వారికి తగు ఏర్పాట్లు చేశారు. విపరీతమైన వర్షాలు కురుస్తుండటంతో ఇళ్ళ సౌకర్యం లేని వారిని ఈ కేంద్రాలకు తరలించి ఏర్పాట్లు చేస్తున్నట్లు సెక్రెటరీ వేణు తెలిపారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -6 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి ,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య , జిల్లా గ్రంధాలయ శాఖ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సామాజిక అసమానతల నిర్మూలనకు పోరాడుతూనే, అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే మహోద్దేశంతో ప్రపంచంలోనే పెద్దదైన భారత రాజ్యాంగాన్ని రూపొందించారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సమాన హక్కులతో ఆత్మగౌరవంతో జీవించాలనె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ లో సకల జనుల సాధికారత దిశగా కేసీఆర్ కృషి చేశారన్నారు. తరతరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల అభ్యున్నతికి పాటుపడుతూ దళిత బంధు వంటి పథకాన్ని రూపకల్పన చేసి దళితుల ఆర్థిక పురోగతికి కృషి చేశారన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి విద్యను అందించాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ వివిధ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ల ద్వారా స్కాలర్షిప్ అందించడం ద్వారా విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు విదేశీ విద్యా స్కాలర్షిప్లను అందించడం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ ఇలా అన్ని వర్గాలలో విద్యార్థులకు విద్యను అందిస్తూ దళిత బంధు వంటి మొదలగు ఉపాధి పథకాల ద్వారా వివిధ రకాల ఉపాధి కార్యక్రమాల ద్వారా సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో సమ సమాజ నిర్మాణానికి పాటుపడుతూ పరిపాలనను సాగించారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనల ప్రకారం భారత రాజ్యాంగం ఆర్టికల్ 3 ప్రకారం మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను భావితరాలకు తెలిపెల వారిలో స్ఫూర్తిని కలిగించేల ముఖ్యమంత్రి హెూదాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేలా హుస్సేన్సాగర్ ఒడ్డున ప్రపంచంలోనే ఎత్తయిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టారని గుర్తు చేశారు..అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ , మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు కోఆప్షన్ సభ్యులు దళిత సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పుర ప్రముఖులు ప్రజలు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళు లర్పించారు.

# అయ్యప్ప స్వామి మహాపడిపూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 06/ అక్షరం న్యూస్ :**

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని మణికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. బుధవారం మణికొండ మున్సిపాలిటీ లోని శివాజీ నగర్ వద్ద అర్జున్ గురుస్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, ముత్యాలు , జితేందర్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ చారి, బిక్షపతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం**

**- యువజన అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం**



**చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 06( అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి 67వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారుఅంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతితులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చివర రోజుల్లో జరిగిన ముఖ్య సంఘటనలలో 1956 అక్టోబర్ 14న నాగపూర్ లో లక్షల మంది అనుచరులతో హిందూ మతాన్ని వదిలి బౌద్ధము స్వీకరించారని,నాగపూర్ నాగజాతి ప్రజలు జీవించిన భూమి గనుక, వారంతా బౌద్ధులు గనుక,తాను బౌద్ధం స్వీకరించడానికి నాగపూర్ ఎన్నుకున్నానని ఆయన ప్రకటించారని,.అంతే గాని, నాగపూర్ లో ఆర్ఎస్ఎస్ వారి ప్రధాన కార్యాలయం ఉంది గనుక వారి ప్రాముఖ్యం తగ్గించడానికి తాను ఆ పట్టణాన్ని ఎన్నుకోలేదని వివరణ ఇచ్చారని. అయితే ఆ తరువాత 52 రోజులకే డిసెంబర్ 6 రోజున అంబేద్కర్ కన్నుమూశారని అన్నారు.ఆయన మరణము వెనుక ఒక కుట్ర ఉంది అని ఆయన మరణించిన నాటి నుండి నేటిదాకా ఆరోపణ ఉంది. ఆ ఆరోపణ నిజం కాదని అటు భారత ప్రభుత్వం గాని, ఇటు ఆరోపణలు ఎదుర్కొన వర్గాలు గాని ఆధారాలు, వివరణలు ప్రజల ముందు పెట్టలేదు. ఆ రోజుల్లో జీవించి ఉన్న ఈవీఆర్ పెరియర్ తన వార్త పత్రిక విడుదలై లో ఇలా రాశారు డాక్టర్ అంబేద్కర్ చనిపోయారని అకస్మాత్తుగా ప్రకటించడం, వెనుక ఏదో కుట్ర ఉందని నాకు అనిపిస్తుంది అని నేను బలంగా నమ్ముతున్నాను అంటూ చాలా వివరంగా రాశారు. తన తండ్రికి విషమిచ్చి తెలియకుండా చంపేశారని స్వయా న అంబేద్కర్ కుమారుడు యశ్వంత్ ఒక అభిప్రాయం వెలిబుచ్చాడు అంబేద్కర్ అభిమానులంతా యశ్వంత్ ను బలపరిచారు.అంబేద్కర్ మరణ వార్త ఈ దేశ ప్రజలకు అనుమానస్పదమైన వార్త అయింది. అంబేద్కర్ కుమారుడు యశ్వంత్ నాటి ప్రధాని నివాసం ముందు నిరసన వ్యక్తం చేశాడు ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాటి ప్రధాని నెహ్రూ స్పందించి నిజానిర్ధారణ కమిటీ నియమించారు. తాజాగా ఈమధ్య 2021 జనవరి 26 నాడు నాగపూర్ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ముందు అంబేద్కర్ ఎలా చనిపోయారో తేటతెల్లం చేయాలని పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన జరిగింది. జనవరి 26న ఎందుకు ఎంచుకున్నారు అంటే ఆ తేదీన అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది గనుక! వారి పాత్ర లేకపోతే జనం వెళ్లి వారి కార్యాలయం ముందు ఎందుకు నిరసన ప్రదర్శిస్తారు? అర్థం చేసుకోవలసిన విషయం. అంబేద్కర్ ది సహజ మరణమా? లేక హత్యనా అనేది ఆ రోజుల్లో బయటకు రాలేదు. అయితే బాబాసాహెబ్ అర్ధాంతరంగా వదిలేసిన కర్తవ్యాలను రాజ్యాంగ బద్ధమైన హక్కుల సాధనకు ఈ తరం యువతి, యువకులు ముందుకు తీసుకుపోవాల్సి ఉంది ఈ పోరాటం నిరంతరం కొనసాగుతూ ఉండాల్సిందే అని వక్తలు మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్ కొట్టే అశోక్, నాయకులు డీసీసీ వర్కింగ్ ప్రేజిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఇప్పనపెళ్ళి సాంబయ్య,దండే కృష్ణ,, శంభోజీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం : నార్సింగి మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 06/ అక్షరం న్యూస్ :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ దార్గుపల్లి రేఖాయాదగిరి అన్నారు. బుధవారం భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఎనలేని సేవ చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రజల గుండెల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజలు బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఆయన సేవలు మరువలేనివని వివరించారు.

# బీఆర్ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి : కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 06/ అక్షరం న్యూస్ :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని ఖానాపూర్ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నార్సింగ్ మున్సిపాలిటీ ఖానాపూర్ లో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజల పక్షాన పోరాడి భారత రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ దేశంలో అణగారిన ప్రజల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. నేటి యువతకు అంబేద్కర్ జీవితం ఓ దిక్సూచి అని పేర్కొన్నారు.అంబేద్కర్‌ను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నరసింహ, ప్యాక్ ఛైర్మన్ తోల్కట్ట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..

**బిజెపి మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు**





**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న మీచాంగ్ తుఫాను వలన వేలాది ఎకరాలలో పంట నష్టం జరిగినది. రైతుల క్షేత్రాల్లో బుధవారం భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో పంట నష్టం జరిగినటు వంటి వ్యవసాయ క్షేత్రాలను అన్నారుగూడెం మల్లవరం బిల్లుపాడు తదితర గ్రామాలలో ని పొలాలలో వేసినటువంటి వరి పత్తి మిర్చి తదితర పంటలను పరిశీలించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల ప్రతి రైతు పంట కూడా పూర్తిస్థాయిలో దెబ్బతిని నేలకొరిగి పనికి రాకుండా పోయినాయి. రైతులు పొలాలలో కూర్చుని దిగులుతో ఆవేదన చెందుతున్నారు. తల్లాడ మండల బిజెపి బృందం రైతుల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో వాళ్లను ఓదారుస్తూ పడిపోయిన పంటలను పరిశీలించారు. రైతులు ఒక్కో ఎకరానికి మిర్చికి సుమారుగా రెండు లక్షలు వరకు వరికి పత్తికి 50 వేల రూపాయల వరకు నష్టం జరిగిందని ఈ పంట ప్రస్తుతం కోతకొచ్చే దశలో ఉన్నది. ఈపంట నుండి రైతుకు ఏ ఒక్క రూపాయి అయినా కూడా వచ్చే స్థితిలో లేకుండా పోయినది.గత నాలుగు ఐదు నెలల నుండి రైతులు ఈ సంవత్సరంలో గడ్డు కాలంలోప్రకృతికి ఎదురీది సాగర్ జలాలు రాకపోయినప్పటికీ కూడా బోర్లు బావులతోనీటిని పెట్టుకుంటూ రేయంబవులు తిప్పలబడుతూ పండించిన పంట నేడు నోటికాడికి వచ్చేవరకు ఈ అకాల తుఫాను రూపంలో ధ్వంసం అయిపోయి రైతులను నట్టేట ముంచింది విధంగా ఉంటే రైతులు భవిష్యత్తులో వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. కనీసం ఈ పంటలకు కేంద్ర ప్రభుత్వం పెట్టిన పసల్ బీమా యోజన లేదు. రైతుల పరిస్థితి కడుదమనీయంగా అగమ్య గోచర స్థితిలో ఉన్నారు.ఈ రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని రైతు పొలాల పరిశీలన అనంతరం స్థానిక స్థితిపై స్థానిక తహసీల్దార్ ని కలిసి రైతుల తరపున నష్టపరిహారం చెల్లించాలని తమ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పంట లెక్క వేసి ప్రతి రైతుకు కూడా నష్టపరిహారం అందించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు

కూడా నష్టపరిహారం అందే వరకు రైతుల వెంట భాజపా పోరాటం చేస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్,

యువ మోర్చా అధ్యక్షుడు ఎల్లంకి సుధాకర్, నాగేశ్వరరావు, రైతులు మల్లిడి రామారావు, రాయల నరసింహారావు, దొబ్బల సత్యనారాయణ, కొమ్మినేని చలపతిరావు, కొమ్మినేని రామారావు, చింత నిప్పు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ విజయం ప్రజల గెలుపు

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోట పవన్‌కుమార్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 06/ అక్షరం న్యూస్**

: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం హర్షనీయమని మార్కండేయనగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోట పవన్‌కుమార్ అన్నారు. 4వసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రకాష్‌గౌడ్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కోట పవన్‌కుమార్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు ప్రజల గెలుపు అన్నారు. ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమాలతో పాటు సేవా కార్యక్రమాలు ఆయన విజయానికి దోహదపడ్డాయన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే గుణం, ప్రజలకు ఇబ్బందులు వస్తే వాటిని పరిష్కరించేంత వరకు ఆయన నిద్రపోరన్నారు. ఆయన మంచితనమే 4వసారి సైతం ఎమ్మెల్యేగా విజయ కేతనం ఎగరవేసేలా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ కు ఘన సన్మానం..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎ.రేవంత్ రెడ్డి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకార ఏర్పాట్ల కార్యక్రమంలో ఉన్న టీపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ ను యాదవ కురుమ నాయకులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం రావటానికి అనేక ఉద్యమాలు చేసి, ప్రజలను చైతన్యం పరచి, విద్యార్థి నిరుద్యోగుల పక్షాన పోరాటం చేసి ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషించినందుకు అభినందనలు తెలియజేశారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్- 6 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణ పరిధిలోని 34వ వార్డుకు చెందిన రాపల్లి సత్తవ్వ ఇటీవల ఆకస్మిక మరణం చెందగా స్థానిక వార్డ్ కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి తమ వంతు తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బీఆర్ అంబేద్కర్

### హైదర్షాకోట్‌లో అంబేద్కర్ 59వ వర్ధంతి కార్యక్రమం.



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 06/ అక్షరం న్యూస్ :**
భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీమ్‌రావురంజీ అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అని, సమాజంలో సామాజికంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పర్మాయిషి హోటల్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్క ర్ విగ్రహం వద్ద ఆయన 69వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ ముఖ్య అతిథిగా హజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు విద్య, అధికారం లభించిన తర్వాత బానిసత్వం, అన్యాయం నిర్మూలించబడుతుందని అంబేద్కర్ విశ్వసించారని పేర్కొన్నారు. ఆయన పిల్లలను స్వాతంత్ర్యులుగా మర్చడానికి వారికి మంచి విద్యను అందించాలని కలలు కన్నాడని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. యువత ఆయన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "వర్ధంతి"

### -ఘనంగా నిర్వహించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 6 (అక్షరం న్యూస్):**
సిరిసిల్ల పట్టణంలో ప్రగతి ఒకేషనల్ కళాశాలలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాలు ఏర్పడితే ఎంతో అభివృద్ధి అయితదని తెలిపిన బిఆర్ అంబేద్కర్ అని అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, బిసి విద్యార్థి సంగం నాయకురాలు సౌజన్య, హరిప్రియ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురేస్తాం

### ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం, యూనియన్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎం. డి.రజాక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.06/అక్షరం**
రాబోయే సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురేస్తామని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం. డి.రజాక్ పేర్కొన్నారు.రామవరం టీబీజీకేయస్ కార్యాలయంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజికేయస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో రజాక్ మాట్లాడుతూ ... సార్వత్రిక ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ అభ్యర్థిలు గెలుపునకు శాయ శక్తుల కృషి చేయటం జరిగిందని, ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం, రాబోయే యూనియన్ ఎన్నికలలో తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం గట్టి పోటీనిస్తూ సింగరేణి వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియాలో గులాబీ జెండా ఎగరేల, నాయకులందరు ఐక్యమత్యంతో పనిచేసి యూనియన్ గెలుపొందెల కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రీజనల్ సెక్రెటరీ కూసన వీరభద్రం, గోపు కుమార్ స్వామి, బుటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎస్కే గౌస్,చెరిపల్లి నాగరా జు, ఎం.డి సత్తార్ పాష,కే. నట్రాజ్, సెంట్రల్ కమిటీ మెంబర్ జల్లి కిరణ్, నాయకులు పోశం శ్రీనివాస్, ఎం. ఏ. సవీర్, తిరుపతి, వేణుగోపాల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భూకంపాలు డబుల్

### నిరుడితో పోల్చితే ఈసారి రెట్టింపు
### తక్కువ తీవ్రత కలిగినవే ఎక్కువ
### పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి



**హైదరాబాద్, డిసెంబర్ 6 (అక్షరం న్యూస్):**
గతంతో పోల్చితే ఈ ఏడాది దేశంలో భూకంపాలు రెట్టింపు అయ్యాయి. 2020 నుంచి ఇప్పటివరకు భూకంపాల వివరాలు ఇవ్వాలని ఓ ఎంపీ కోరగా, కేంద్రం బుధవారం రాతపూర్వక సమాధానం ఇచ్చింది. ఈ నివేదిక ప్రకారం 2020 నుంచి ఈ ఏడాది నవంబర్ వరకు నాలుగేండ్లలో మొత్తం 310 భూకంపాలు సంభవించాయి. నిరుటితో పోల్చితే ఈసారి భూకంపాల సంఖ్య రెట్టింపయ్యింది.2020లో 61, 2021లో 60, 2022లో 64 భూకంపాలు నమోదు కాగా.. ఈ ఏడాది 11 నెల్లలోనే 124 ప్రకంపనలు రికార్డయ్యాయి. ఇందులో 97 ప్రకంపనల 3.9 లోపే నమోదు కావడంతో పెద్దగా ప్రమాదం జరగలేదు. పశ్చిమ నేపాల్‌లోని ఆల్మోరా ఫలకం యాక్టివ్ కావ డం వల్లే భూకంపాల సంఖ్య పెరిగిందని అధికారులు తెలిపారు. దీనివల్ల ఈ ఏడాది జనవరి 24న (5.8 తీవ్రతతో), అక్టోబర్ 3న (6.2 తీవ్రతతో), నవంబర్ 3న (6.4 తీవ్రతతో) భారీ భూకంపాలు సంభవించాయని వెల్లడించారు. వీటి ప్రభావంతో హిమాలయాల చుట్టూ భూకంపాలు కొనసాగాయని, తక్కువ స్థాయిలో వరుస ప్రకంపనలు నమోదయ్యాయని తెలిపారు. 2020తో పోల్చితే భారీ భూకంపాల సంఖ్య నాలుగు రెట్లు పెరిగింది.

# మూడు రాష్ట్రాల్లో కొత్త ముఖాలే!

**ముఖ్యమంత్రుల ఎంపికకు బీజేపీ కసరత్తు..**
**చౌహాన్, రాజే, రమణ్‌సింగ్‌కు అవకాశం డౌటే**
**ఎన్నికల్లో గెలిచిన 12మంది ఎంపీల రాజీనామా.. వీరిలో ఇద్దరు మంత్రులు**
**వీరికి సీఎం, రాష్ట్ర మంత్రులుగా చాన్స్!**



**న్యూఢిల్లీ, డిసెంబరు 6 :**
రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీసగఢ్ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను ఎంపికచేసే కసరత్తును బీజేపీ అధిష్ఠానం ముమ్మరం చేసింది. మూడు రాష్ట్రాల్లోనూ కొత్త వారిని ఎంపిక చేసే అవకాశముంది. బీజేపీ అధికారం తిరిగి నిలబెట్టుకున్న మధ్యప్రదేశ్‌లో ప్రస్తుత సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, కాంగ్రెసను చిత్తుచేసిన రాజస్థాన్, ఛత్తీసగఢ్‌లో మాజీ సీఎంలు వసుంధరా రాజే, రమణ్‌సింగ్ వంటి సీనియర్ నాయకులు ముఖ్యమంత్రి చాన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. బీజేపీ అధిష్ఠానం మాత్రం ఈ మూడు రాష్ట్రాల్లో కొత్త ముఖాల కోసం వెతుకుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అలాగే, ఈ తరం అభిరుచులను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో మూడు రాష్ట్రాలకూ ముఖ్యమంత్రుల ఎంపికకు ముందు కొత్తగా ఎంపికైన శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకోవాలని భావిస్తున్నట్టు తెలిసింది. దీనికోసం కేంద్ర పరిశీలకులను అక్కడకు పంపే అవకాశం ఉంది. 'టార్గెట్ 2024' కోసం పక్కా వ్యూహం సిద్ధం చేసినట్టు తెలిసింది. ఇందులోభాగంగా అధిష్ఠానం ఆదేశం మేరకు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్‌లో పోటీ చేసి గెలిచిన 12 మంది బీజేపీ ఎంపీలు తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. మధ్యప్రదేశ్‌లో శివరాజ్‌సింగ్ చౌహాన్ నాలుగు సార్లు సీఎంగా పనిచేశారు.

ఈసారి ఆయనకు అవకాశం ఉండదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజులుగా ఆయన మీడియా వద్ద చేస్తున్న వ్యాఖ్యలు ఆసక్తి రేపుతున్నాయి. తాను బీజేపీ సైనికుడినని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం ఆశావహులంతా ఢిల్లీలో అగ్రనాయకులతో సమావేశమవుతున్న విషయం మీడియా ప్రస్తావించగా.. 'నేను ఢిల్లీ వెళ్లను. రాష్ట్రంలో కొన్నిచోట్ల పార్టీకి మంచి ఫలితాలు రాలేదు. అందువల్ల ఆయా ప్రాంతాలకు వెళుతున్నాను. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 29 సీట్లూ ప్రధాని మోదీకి కానుకగా అందించాలని లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాను" అని తెలిపారు. చౌహాన్‌ను ఒకవేళ పక్కనబెడితే.. కేంద్రమంత్రులు ప్రహ్లాద్ పటేల్, జ్యోతిరాదిత్య సింధియా, నరేంద్ర సింగ్ తోమర్, సీనియర్ నేత కైలాశ్ విజయవర్గీయ తదితర పేర్లు సీఎం రేసులో వినిపిస్తున్నాయి. రాజస్థాన్‌లో మాజీ సీఎం వసుంధరా రాజేతోపాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, అర్జున్ రామ్ మేఘ్వాల్, రాజస్థాన్ బీజేపీ చీఫ్ సీపీ జోషితో పాటు ఎంపీలు దియాకుమారి, బాబా బాలక్‌నాథ్ పేర్లు అధిష్ఠానం పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఛత్తీసగఢ్‌లో మాజీ సీఎం రమణ్‌సింగ్‌తోపాటు ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ అర్జున్‌కుమార్ సావో, ఆ పార్టీ సీనియర్ నేత ధరమ్‌లాల్ కౌశిక్, రిటైర్డు ఐఏఎస్ ఓపీ చౌధురీ సీఎం రేసులో ఉన్నట్టు సమాచారం.

లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా

తాజా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 12 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేశారు. వీరిలో కేంద్రమంత్రులు ప్రహ్లాద్ పటేల్, నరేంద్ర తోమర్ కూడా ఉన్నారు. వారంతా ఆ పార్టీ అధినేత జేపీ నడ్డా వెంట వెళ్లి తమ రాజీనామా లేఖలను లోక్‌సభ స్పీకరు ఓం బిర్లాకు సమర్పించారు. అనంతరం మోదీ నివాసంలో జరిగిన సమావేశంలో పాలుపంచుకున్నారు. రాజీనామా చేసిన ఎంపీలకు సీఎం, రాష్ట్ర మంత్రుల పదవులు ఇస్తారని తెలిసింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లోని లోక్‌సభ స్థానాలన్నింటినీ పార్టీకి అందించాలనే పక్కా టార్గెట్‌ను వీరికి ఇచ్చినట్టు సమాచారం. రాజీనామాలు చేసిన ఎంపీల్లో తోమర్, ప్రహ్లాద్ పటేల్‌తోపాటు రీతి పాఠక్, రాకేశ్ సింగ్, ఉదయ్ ప్రతాప్ సింగ్ (మధ్యప్రదేశ్)బీ రాజ్యవర్ధన్ రాథోడ్, కిరోడీలాల్ మీనా, దియా కుమారి, బాబా బాలక్‌నాథ్, రేణుకాసింగ్ (రాజస్థాన్)బీ అరుణ్ సావో, గోమితి సాయి(ఛత్తీసగఢ్) ఉన్నారు.

170 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఇటీవల ఎన్నికైన మొత్తం ఎమ్మెల్యేల్లో 170 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్(ఏడీఆర్) వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లో 90 మంది, రాజస్థాన్‌లో 61 మంది, ఛత్తీస్‌గఢ్‌లో 19 మందిపై కేసులు ఉన్నట్లు తెలిపింది. మధ్యప్రదేశ్‌లో రూ.296 కోట్లకు పైగా ఆస్తులతో రత్లామ్ సిటీ నియోజకవర్గం నుంచి గెలిచిన బీజేపీ అభ్యర్థి చేతన్య కశ్యప్ అత్యంత ధనిక ఎమ్మెల్యేగా నిలిచారు. మధ్యప్రదేశ్‌లోని మొత్తం ఎమ్మెల్యేల్లో మహిళలు 27 మంది (12శ) ఉన్నారు.. గత ఎన్నికల్లో వీరి సంఖ్య 21 మాత్రమే. రాజస్థాన్‌లో క్రిమినల్ కేసులున్న 61 మందిలో 35 మంది బీజేపీ, 20 మంది కాంగ్రెసకు చెందినవారు. వీరిలో 44 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. వీరిలో ప్రతి ఒక్కరిపై కనీసం ఒక మర్డర్ కేసు ఉండగా, కనీసం ఆరుగురిపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. రాజస్థాన్‌లోని మొత్తం ఎమ్మెల్యేల్లో మహిళలు 20 మంది (బీజేపీ-9 మంది, కాంగ్రెస్-9 మంది, ఇద్దరు స్వతంత్రులు) ఉన్నారు.

# సింగరేణిలో యువతకు సారథ్యం!

### యూనియన్ ఎన్నికల్లో ప్రాధాన్యం ఇస్తామన్న కవిత
### కార్మిక సంఘం నేతలతో హైదరాబాద్‌లో చర్చలు



**హైదరాబాద్, డిసెంబర్ 6 (అక్షరం న్యూస్):**
సింగరేణిలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వ సారథ్యంలోనూ యువతకు ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వరింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బుధవారం హైదరాబాద్‌లో కవితను కలిసి చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఈసారి తమ యూనియన్‌లో యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తామని, 66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. 1998లో ఆగిపోయిన కారుణ్య నియామకాలను 2018లో కేసీఆర్ తిరిగి పునరుద్ధరించి వేలాది మందిని నియమించారని పేరొన్నారు. కారుణ్య నియామకాల ద్వారా మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. 1999-2000లో లాభాల్లో కార్మికులకు కేవలం 10 శాతం వాటా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 18 శాతంగా ఉండేదని, దాన్ని కేసీఆర్ 32 శాతానికి పెంచారని వివరించారు.
పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 కి పెంచామని, గతంలో సమ్మె చేస్తే సంస్థ జీతం ఇచ్చేది కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో 35 రోజుల పాటు సాగిన సకలజనుల సమ్మెలో పాల్గొన్న వారికి రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని ప్రస్తావించారు. సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్‌ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్‌ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే సంఘం టీబీజీకేఎస్ అని చెప్పారు.

# కల్లాల్లో తడిసిన ధాన్యం

### నేలవాలిన వరి, మిర్చి, మక్కజొన్న
### మిగ్‌జాం తుఫాన్‌తో ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల్లో రైతులకు తీవ్ర నష్టం



**హైదరాబాద్, డిసెంబర్ 6 (అక్షరం న్యూస్):**
మిగ్‌జాం తుఫాన్ తెలంగాణపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన వరి, మిర్చి, మక్కజొన్న పంటలు నేలవాలాయి.



పత్తి పూర్తిగా కారిపోయింది.పలుచోట్ల కలాల్లో, రోడ్ల వెంట ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఖమ్మం జిల్లాలో 83,000 ఎకరాల్లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13,608 ఎకరాల్లో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయి. ములుగు జిల్లాలో గోదావరి తీర ప్రాంతాల వెంబడి ఉన్న మండలాల్లో మిర్చి పంటలు నీట మునిగాయి.
భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలో అత్యధికంగా 380 మి.మీ వర్షపాతం నమోదైంది. నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలో ఇంటి గోడ కూలి నూకతోటి పుల్లారావు, లక్ష్మి అనే దంపతులు మృతిచెందారు. అశ్వాపురం మండలం భీమవరంలో 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ పరిధిలోని ఓసీలోకి వర్షపు నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. సుమారు రూ.2 కోట్లు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేశారు.

## అంబేద్కర్‌కు రాష్ట్రపతి, ప్రధాని ఘన నివాళి

### ముంబై చైతన్య భూమికి వేలాది మంది రాక

ముంబై, న్యూ ఢిల్లీ, డిసెంబరు 6: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ముంబైలోని ఆయన స్మారక స్థలం చైతన్య భూమిలో బుధవారం వేలాది మంది ఘనంగా నివాళులు అర్పించారు. మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బెయిస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే ముంబై దాదర్‌లోని శివాజీ పార్కులో ఉన్న చైతన్య భూమికి హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ వర్ధంతిని మహాపరినిర్వాణ్ దిన్‌గా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా డిసెంబరు 6న మహారాష్ట్ర అంతటి నుంచి వేలాది మంది చైతన్య భూమికి హాజరై ఘనంగా నివాళులు అర్పిస్తారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అక్కడ ఒక ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహించింది. ఆయన జీవిత చరిత్రపై పుస్తకాన్ని ప్రచురించింది. కాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ కూడా రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులు అర్పించారు. ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పార్లమెంటు సభ్యులు పార్లమెంటు ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు.



# యువత అంబేద్కర్ అడుగుజాడలో నడవాలి




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్06/అక్షరం న్యూస్:-మండల పరిధిలో యువత అంబేద్కర్ అడుగుజాడలో నడవాలి.అయిజ మండలం కేంద్రంలో ఉన్న భారత రాజ్యాంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. యువత మహనీయుడు అంబేద్కర్ అడుగు జాడలో నడవాలి సమాజం పట్ల ప్రజలు చైతన్యం చేస్తూ మన హక్కులను సాధించుకునే విధంగా యువత అంతా కూడా మేలుకొని ఏకతాటికీ రావాలని మహనీయుడు అడిగాడు నడవాలని వారు పేర్కొన్నారు.

ఈసందర్భంగా ఆయన విగ్రహానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వక్తలు అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శ%శీ%గా తీసుకొని ఇప్పుడున్న యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రిజర్వేషన్తో అధికారములో ఉండి అంబేద్కర్ విగ్రానికి పూలమాల వేయలేని పరిస్థితిలో మన నాయకులు ఉన్నారని ఆవేదన చెందారు.

ఆయన ఆశయాలను తుంగలో తొక్కుతున్నారని వాపోయారు. మరియు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అయిజ మండల తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో డా బీఆర్ అంబేద్కర్ ఘనంగా నివాళులర్పించడం జరిగింది.అనంతరం పట్టణంలో బీఎస్పీ ప్రేమ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బేడ బుడగ జంగం సంఘాల నాయకులు జిల్లా అధ్యక్షులు మారెప్ప ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహనీయుడు ను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో అయిజ యంపీడిఓ సాయిప్రకాష్, దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ, పులికల్ ప్రభాకర్ మాదిగ, డాక్టర్ రాజు,శాస్త్రీ,బీఆర్ఎస్ 4వ వార్డ్ కౌన్సిలర్ నాగమ్మ,కాంగ్రెస్ నాయకులు మైనర్ బాబు,బీఆర్ఎస్ నాయకులు అంజిబాబు, బీఆర్ఎస్వి మల్లికార్జున్,మాజీ కౌన్సిలర్ మహేందర్,బుడగ జంగాల జిల్లా అధ్యక్షులు మారెప్ప,హోలియ దాసరి జిల్లా నాయకులు వెంకటేష్,బోయ సంఘం రవి,రజక సంఘం అంజి,బిజెపి నాయకులు మాదన్న,తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర మాల మహానాడు సలహాదారుడు టీచర్ రామాంజనేయులు,డిఆర్ శ్రీకాంత్,నరసింహులు, పరమేష్ ,ప్రవీణ్ ,రవి,పర్శ, లక్ష్మన్న, నితిన్, సందీప్, మాల పేట కాలనీవాసులు బేడ బుడగ జంగం సంఘం నాయకులు కమిటీ పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ రామగుండంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి





జ్యోతి నగర్ డిసెంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ రామగుండంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. టౌన్షిప్ లోని అంబేద్కర్ పార్క్ లో అంబేద్కర్ విగ్రహానికి చీఫ్ జనరల్ మేనేజర్ రంజన్ పాండు జనరల్ మేనేజర్లు గుర్తింపు యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీం పాషా ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎఫ్సీసిఐ క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎన్టిపిసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుధాకర్ కార్యదర్శి సంజీవరావు డాక్టర్ లహరి గుర్తింపు యూనియన్ నేతలు వెంకటస్వామి బండారి కనకయ్య ఆరేపల్లి రాజేశ్వర్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎంజీ నాయుడు,సోమల నాయక్ కార్పొరేటర్ కొలీపాక సుజాత తదితరులు పూలమాలను సమర్పించారు. భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి అయిన అంబేద్కర్ కేవలం న్యాయనిపుణుడు మరియు రాజనీతిజ్ఞుడు మాత్రమే కాదు, సామాజిక న్యాయం, సమానత్వం మరియు అట్టడుగు వర్గాల హక్కుల కోసం అవిశ్రాంతంగా న్యాయవాది అని పలువురు వక్తలు కొనియాడారు

కేదార్ రంజన్ పాండు నాయకత్వంలో అందరూ డాక్టర్ అంబేద్కర్ గారికి పుష్పాంజలి ద్వారా నివాళులర్పించారు.

అనంతరం వికాస్ కేంద్రంలో సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సీఎస్ఆర్ కింద స్కూల్ బ్యాగులు, సీసాలు, పరీక్షా బోర్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ మనమందరం బాబా అంబేద్కర్ పాఠాలను మన జీవితంలో ఆచరించాలని అన్నారు. సమాజంలో మరింత సమానత్వాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ తమ స్థాయిలలో ప్రయత్నించాలని ఆయన కోరారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై జరిగిన వ్యాసరచన పోటీలో విద్యార్థులందరూ కూడా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అన్ని జీఎంలు, హెచ్ఓడీలు, సీఎంఓ, సెంట్రల్ ఎన్బీసీ సభ్యుడు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు, సమీప గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాలిటిక్స్ లో అధికారం రావడం పోవడం సహజమే

- **ఇది కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే....**
- **బాధ్యతగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం..**
- **ఎమ్మెల్యే కేటీఆర్**



రాజన్న సిరిసిల్ల బ్యూరో/ డిసెంబర్ -6 (అక్షరం న్యూస్): ఎవరు ఎన్ని రకాలుగా ప్రలోభాలు కుట్రలు చేసిన ప్రజలు మాత్రం అభివృద్ధికి, సంక్షేమానికి పట్టం కట్టారని... మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గెలుపొందిన తరువాత టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంకు విచ్చేశారు. కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ కి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్రలో కూడా తాము రాణిస్తామని చెప్పారు. ఇది తాత్కాలిక స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని కొంతకాలమే ఉంటుందని తెలిపారు. తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు ఆ గొంతుకను వదులుకున్నారని అన్నారు. అనుకోని ఫలితాలు సహజమని నిరాశ చెందవలసిన అవసరం ఎంత మాత్రం లేదని చెప్పారు. పవర్ పాలిటిక్స్ లో అధికారం రావడం పోవడం సహజమని ప్రజలు మాకు కూడా రెండుసార్లు అవకాశం ఇచ్చారన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్షపాత్రలో కూడా రాణిస్తామని తెలిపారు. అయ్యో కేసీఆర్ ప్రభుత్వం పోయిందా...? అని కాంగ్రెస్ కు ఓటు వేసిన వారు మెసేజ్ చేస్తున్నారని అన్నారు. సిరిసిల్లలో ఓటుకు డబ్బులు, మందు పంచనని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని ప్రజలు కూడా తమ విశ్వాసాన్ని నిలబెట్టారని కేటీఆర్ అన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి నేడే సీఎం ప్రమాణ స్వీకారం పనులను పర్యవేక్షిస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

యాదవ, కురుమ సామాజిక వర్గంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి ఎల్ బి స్టేడియంలో నేడు తెలంగాణ రాష్ట్రర ముఖ్యమంత్రిగా ఎనుమ్మల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమ పనులను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.



## డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్‌కు నివాళులర్పించిన నాగుర్ల...



హనుమకొండ, డిసెంబర్ 06, అక్షరం న్యూస్.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు .

## డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

- **అంబేడ్కర్ ఆశయసాధనకు కృషిచేయండి డాక్టర్. మడికొండ శ్రీను.**



హనుమకొండ/పరకాల/ డిసెంబర్ 06, అక్షరం న్యూస్.

భారత రత్న, స్వర్గీయ. డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బుదవారం రోజు బిఆర్ఎస్ పరకాల పట్టణ కమిటి అధ్వర్యంలో స్థానిక పరకాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పి%శీ%చినారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనలో పయనించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను, మునిసిపల్ ఛైర్పర్సన్ సోదా అనితా రామకృష్ణ, వైస్ ఛైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, గొర్రె స్రవంతి రాజు, శనిగరపు రజినీ నవీన్, ఏకు రాజు, యూత్ పట్టణ ప్రధాన కార్యదర్శి దుప్పటి సుజయ్ రణదేవ్, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావుడు అంబేద్కర్..

- **ఆయన ఆశయాలను కొనసాగిద్దాం.**
- **పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి.**



హనుమకొండ/పరకాల/ డిసెంబర్ 06, అక్షరం న్యూస్.

భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపేరగని కృషి చేసిన మహానుభావుడు డా. బి అర్ అంబెద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు . భారత రాజ్యాంగ శిల్పి, సంఘ సంస్కర్త మహా మేధావి అని కొనియాడారు.వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో అవమానాలను ఎదుర్కొని అస్తిత్వ ఉద్యమాలకు ఊపిరి పోసి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, జిల్లా నాయకులు వీసం రమణారెడ్డి, దామర మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, ఇరుసడ్ల సదానందం , గోగుల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, భాస్కరాచారి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్ ,పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య ,సంఘ పురుషోత్తం,పాలకుర్తి తిరుపతి ,నాగారం మాజీ సర్పంచ్ మాచబోయిన బాబు , దార్న నారాయణదాసు, బాలాజీ మురళి కృష్ణ, దుబాసి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి సంఘం కు విరాళం

• అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రాముడు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్06/అక్షరం న్యూస్:–మండల పరిధిలో వాల్మీకి మహర్షి సంఘం కు విరాళం అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు. జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం ఈడిగొని పల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి సంఘం కు అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు విరాళం 50000 రూపాయలు నగదు వాల్మీకి మహర్షి సంఘం సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నౌరోజి క్యాంప్ సర్పంచ్ భద్రయ్య, మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేశు,వాల్మీకి మహర్షి సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు వీరన్న



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్06/అక్షరం న్యూస్:–మండల పరిధిలో భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు వీరన్న. అనంతరం అయిజ మున్సిపల్ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు టి వీరన్న ఆధ్వర్యం లో సమితి సభ్యులు బుధవారం పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్జేఎస్ఎస్ అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శ%శీ%గా తీసుకొని ఇప్పుడున్న యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమములో నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి సభ్యులు బికె సురేష్,మహేంద్ర,భాస్కర్, శ్యామ్,తులసిరామ్ ఎన్జెఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి...

- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:–బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పందుల అనిల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంద ప్రవీణ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ ప్రదాత,దేశ పాలన మార్గదర్శకాల విధాత, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానమని అన్నారు. ఆయన ఆశయాల అడుగు జాడల్లో నడిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ కొందరువాడు కాదని అందరివాడని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా అందించిన ఫలాలను నేడు మనం అనుభవిస్తున్నామని అంబేద్కర్ రాజ్యాంగం అందివ్వకపోతే నేడు మన పరిస్థితి వేరేలా ఉండేదని తెలిపారు. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు మంద నాగేంద్రబాబు,పందుల అనిల్, పందుల వీరన్న,మంద మహేష్,మంద ప్రవీణ్,గద్దల హరీష్, అన్నెపాక మహేష్,రంజీత్,భరత్,సిద్దు తదితరులు పాల్గొన్నారు...




## అంబేద్కర్ కు ఘన నివాళి

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 6 (అక్షరం న్యూస్):
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్ది వెంకటనారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. అంబేద్కర్ భారతదేశ స్థితిగతులను మార్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. విద్య, ఉద్యోగం, సమానత్వం మొదలైన విషయాల్లో అంబేద్కర్ ఒక స్ఫూర్తి తేజంగా అందరికీ ఆదర్శనీయుడన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. సమానత్వం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి గాను నేటి ప్రజలకు అవగాహన కల్పించడానికి భారతదేశంలో అంబేద్కర్ యొక్క వర్ధంతిని జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదురాల స్వరూప, చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, గజ్జల సురేష్, పచ్చునూరి కర్ణాకర్, గుడి కందుల రాజు, చిట్కూరి అనిల్, ఆదరి రాజేందర్, గిరబోయిన అఖిల్, అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి రాజ్ కుమార్, షద్రక్, డబ్బా శంకర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దొంతి గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞత అభినందనలు

వరంగల్ జిల్లా/ఖానాపూర్ మండలం/ డిసెంబర్ 6 అక్షరం న్యూస్/ మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతి మాధవరెడ్డి గెలుపు కొరకు అశోక్ నగర్ గ్రామం నుంచి 793 ఓట్ల మెజార్టీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భముగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు కొనియాడారు మాధవరెడ్డి గెలుపుకు సహకరించిన నా గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతాభినందనలు ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కాంగ్రెస్పా,ర్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్ది శ్రీనివాస్ అశోక్ నగర్ వార్డ్ నెంబర్స్ పొనుగోటి ప్రవీణ్ బుర్ర వినోద మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి సెల్ అధ్యక్షులు జాడి అచ్యుత్ గ్రామ కమిటీ కార్యదర్శి కర్ల రాజేందర్ అయోధ్య నగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్ల యాకన్న కార్యదర్శి పెండ్లి రాజు మండల ఉపాధ్యక్షులు జగన్ బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు కదురు సారయ్య ఉపాధ్యక్షులు బండి సంజీవ నాంపల్లి కటయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునీందర్ ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు జాడి వెంకటేష్ మైనార్టీ నాయకులు రహీం అలవాలా రమేష్ బొంపల్లి అనిల్ యాట రవికుమార్ పోలు రమేష దుస కుమార్ మక్కా వినోద్ ఈరప సురేష్ దుర్గం సతీష్ దు%శీ%పోజ్ హరీష మురళి నాగేందర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి

సూర్యాపేట/ నేరేడుచర్ల/ డిసెంబర్ 6 (అక్షరం న్యూస్):–
నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి బుధవారం నివాళులర్పిస్తూ ఆయనకే ఘన నివాళులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి దళిత బహుజన వర్గాల అభ్యున్నతి క కృషిచేసి నామహోనీయులు రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మా ఘన నివాళులు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగింది ఎడవల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వర్ధంతి సందర్భంగా పాల్గొన్న ముఖ్యులు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కోడి సోములు ఎంపీటీసీ వీరమాచినేని కృష్ణయ్య గారు సీనియర్ నాయకులు సిద్ధపంగా ఆర్కే ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఉట్కూరు సైదులు పెరుగు నాగరాజు ఎడవల్లి అజయ్ ఎడవల్లి నరేష్ ఇంజమూరి శ్రవణ్ నవీను బాబు సాయి శీను అభి సైదులు గణేష్ ప్రమోద్ కృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు

## భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

• సింగపురం దయాకర్ స్టేషన్ ఘనపూర్ ఎంపిటిసి



జఫర్ గడ్, డిసెంబర్06, అక్షరంన్యూస్ : భారత కరెన్సీ నోట్లపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని స్టేషన్ ఘనపూర్ ఎంపిటిసి సింగపురం దయాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సింగపురం దయాకర్ మాట్లాడుతూ..మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటీష్ పాలనలో భారతదేశం ఆర్థిక సంక్షోభానికి గురైందని, దాని నుంచి బయటపడేందుకు ఇంపీరియల్ బ్యాంక్ 1921ను ఏర్పాటు చేసినప్పటికీ అది విఫల ప్రయత్నంగానే మిగిలిపోయిందని తెలిపారు. అయితే ఆ సమయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్షీణిస్తున్న రూపాయి విలువను గురించి, దాని వల్ల సామాన్యుడి జీవనం ఎలా దుర్భరమవుతుందో, ఆర్థికంగా భారతదేశం ఎలా పతనమవుతుందో బ్రిటీష్ వాళ్లకు తెలియజెప్పే పోరాటం చేసి సఫలీకృతులయ్యారని వివరించారు. అందుకు పరిష్కారంగా 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'ను ఏర్పాటు చేయాలని 'హిస్టరీ ఆఫ్ ఇండియన్ కరెన్సీ అండ్ బ్యాంకింగ్' అని ఆయన రాసిన పుస్తకం ద్వారా 'హిల్టన్ కమిషన్'కు సిఫార్సు చేసినట్లు దయాకర్ తెలిపారు. బ్రిటిష్ వారు ఆ బాధ్యతను సైమన్ కమిషన్‌కు బదిలీ చేశారని, లండన్‌లో నిర్వహించిన 3 రౌండ్ టేబుల్ సమావేశాల్లో కమిషన్ చర్చలు జరిపి రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేయడాన్ని ఆమోదించిందని పేర్కొన్నారు. అప్పటి కేంద్ర శాసనసభ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూచనలను క్రోడీకరించి ఆర్బీఐ చట్టం, 1934 ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తదనంతర కాలంలో 1949లో బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం ద్వారా రిజర్వ్ బ్యాంకును జాతీయం చేశారని దయాకర్ గుర్తు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే గొప్ప ఆశయంతో మేధోమథనం చేసి రిజర్వ్ బ్యాంకును ఏర్పాటు చేయాలని అంబేద్కర్ సంకల్పించారని గుర్తు చేశారు. అందుకు తగిన పోరాటం జరిపి సాధించిన ఆ దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని ఏదైనా భారత కరెన్సీ నోటుపై ముద్రించి, జాతిపిత మహాత్మా గాంధీ గారితో సమాన గౌరవం ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలువురు ప్రజా సంఘాల నాయకులూ పాల్గొన్నారు.

## బిఆర్, డాక్టర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన వైరా బీఆర్ఎస్ నాయకులు పెరుగు ప్రసాద్



ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)
బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని ఖమ్మం జడ్పీ సెంటర్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన బి ఆర్ ఎస్ వైరా నాయకులు పెరుగు ప్రసాద్, అంబేద్కర్ జాతీయ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్, సంఘ నాయకులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు..



ఖమ్మం/ వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు నందు సోమవారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు నంద్రు. నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడ%శీ% జరిగింది. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మాలుతి రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలను కొనియారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, గొల్లపూడి కృష్ణారావు, కొల్లి రమేష్, రేచర్ల శ్రీను, ఇండ్ల పుల్లయ్య, చిన్న కేసి నరసింహారావు, గొల్లమందల సుధాకర్, కోటేశ్వరరావు, ఇండ్ల వెంకటి, ఇండ్ల కిరణ్, మచ్చరపు శ్రీను, కోట ప్రభాకర్, కంటిపూడి బెంజి, ఇండ్ల నాగేంద్రబాబు, పిడియాల బాబు, అద్దంకి రామస్వామి, నంద్రు గోపి, ఇండ్ల నాగరాజు, అద్దంకి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

## బి.ఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించిన పారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతిసందర్భంగా తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ దాటి ఆధ్యాయంలోపారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపుకర్త బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహానుభావుడు డా బిఆర్ అంబేద్కర్ ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి...

### టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 6.

తుఫాన్ ప్రభావంతో రెండురోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తక్షణం స్పందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడు తూ ...శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్ వాడి కేంద్రం, వైద్య శాల, పాఠశాలలు ఉంటే ఖాళీ చేయించాలని రెవిన్యూ అధికారులను అదేశించాం.విద్యుత్ అధికారులు ప్రమాదాలు జరగకుండా సిబ్బందిని స్థానికంగా సిద్ధంగా ఉంచాలని,అతిబేగంగా గాలులు వీస్తున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా, పశువులు ప్రమాదాలు గురికాకుండా విడిచి పెట్టకుండ ఉండేందుకు అధికారులను అదేశించాం. రైతులు, రైతాంగ కూలీలు పొలాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నాం.ఇప్పటికే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించాం.చెరువుల వద్ద భద్రతకు ఇసుకతో నింపిన బస్తాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థాయి అధికారులకు అదేశాలిచ్చాం.కేసముద్రం మండలంలోని అర్పణపల్లి ని దృష్టిలో ఉంచుకుని అధికారులను అప్రమత్తంగా ఉండాలని అదేశించాం.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లు అదనంగా ఏర్పాటు చేసుకొని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించాం.పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటాం...కలెక్టర్ కార్యాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసాం... 24 గంటలు నిర్వహణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

## నేత్రదానం చేయడం ద్వారా మరో కి కంటి చూపు ప్రసాదించిన అవుతారు..

### వైరా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉపేందర్ రావు



ఖమ్మం/వైరా డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మరొక ఇద్దరికీ కంటి చూపు ప్రసాదించిన వారు అవుతామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. కీర్తిశేషులు కేశ జనార్ధన్ కుమారుడు కేశ నరసన్ బాబు యొక్క కళ్ళను లయన్స్ క్లబ్ విడిజి %××% నంబూరు మధు సహకారంతో ఖమ్మం నేత్ర నిధి ద్వారా సేకరించి హైదరాబాద్ లోని కంటి ఆసుపత్రి కి పంపించడం జరిగిందని తద్వారా మరొక ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించవచ్చని మరణాంతరం కళ్ళను వృధా కాకుండా లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించినట్లయితే కళ్ళను సేకరిస్తామని

ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు సభ్యులు నాళ్ళ నాగేశ్వరరావు, నంబూరు రామారావు, కాటేపల్లి రామకృష్ణ, తెల్లాకుల సందీప్, వనమా మల్లికార్జున రావు, నంబూరు కనకదుర్గ, నరసింహారావు, బోనాల సాయి నిఖిల్, కాటేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహంకాళి మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### అంగరంగ వైభవంగా మహా చండీయాగం



రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట /డిసెంబర్ 6 (అక్షరం న్యూస్)

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి మహాలక్ష్మి భూలక్ష్మి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆవాసిక దేవతపూజ,మహాస్నాపము, చండీహవనము, మంగళహారతి,మంత్రపుష్పము,రాజోపచార పూజ,సామూహిక కుంకుమార్చన,మహా చండీ హెూమం నిర్వహిస్తున్నట్టు ఆలయ చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్ అన్నారు.శ్రీ మహంకాళి అమ్మ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన మండల భక్త సమూహానికి అమ్మ వారి దివ్య ఆశీస్సులు కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వరన్నారు.

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

- తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి
- ఏటీఎం జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన బిక్షం
- ఎమ్మార్పీఎస్ కొత్తగూడ మండల ఇన్చార్జి మిడతపల్లి యాకయ్య(మాదిగ)
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న
- ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పసుల గట్టయ్య





మహబూబాబాద్ /కొత్తగూడ /డిసెంబర్ 06/అక్షరం న్యూస్:- అసమానతలు లేని సమ సమాజ నిర్మాణమే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని,ఆ లక్ష్య సాధన కోసం అందరం ఐక్యంగా పోరా డుదామని,తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతి కార్యదర్శి ఆగబో యిన రవి,టీఎస్ ఏటీఎఫ్ మహబుబాబాద్ జిల్లా అధ్య క్షులు సిద్దబోయిన బిక్షం లు పిలుపునిచ్చారు,బుధవారం తుడుం దెబ్బ ,ఏటీఎఫ్ ఆధ్వ ర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి సంద ర్భంగా కొత్తగూడ మండల కేం ద్రం లో నీ అంబే ద్కర్ విగ్ర హా నికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు,ఈ సం దర్భంగా వారు మాట్లడుతూ కులం పునాదు లపై జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని కుల ఆధారిత సమాజాన్ని కూ లదోసి అసమా నతలు లేని స మాజాన్ని స్థాపిం చాలనే డాక్టర్ అంబేద్కర్ లక్ష్య మని ఆశయ సాధన కొరకు పోరాడదామ న్నారు.కొందరు ప్రజా నాయ కులు అంబేద్కర్ మాకు స్ఫూర్తి అని చెబుతూనే అంబేద్కర్ రా జ్యాంగాన్ని కూల దోచే కుట్రలు పన్నుతున్నారనీ అన్నారు, అస మానతలకు మూలమైన మన స్మృతి మనుధర్మ శాస్త్రాన్ని బా హటంగా బలప రచడం ఏమి టని ప్రశ్నించారు,మన రాజ్యాం గం అంటరాని తనాన్ని నిర్మూ లించిందని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం సామాజిక న్యా యం కొరకు పోరాడుదామ న్నారు.ఈ కార్య క్రమం లో ఆదివాసి ఉద్యోగ సంఘ నాయ కులు శ్రీరాములు, కిషందర్ , వాసం కొమ్మలు తది తరులు పాల్గొన్నారు,

### ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో..

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అద్వర్యం లో, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రం లో నీ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.ఈ సందర్భంగా ఎంఆర్ పి ఎస్ కొత్తగూడ మండల ఇంచా ర్జి మిడతపెల్లి యాకయ్య మా ట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ అని కొనియాడారు.సమ సమాజ నిర్మాణంలో బాబాసా హెబ్ ను ప్రపంచ దేశాలు మరి యు ఐక్యరాజ్య సమితి సింబ ల్ ఆఫ్ నాలెడ్జ్ గా గుర్తించారని తెలిపారు,ఈ కార్యక్రమం లో రామకృష్ణ,స్వామీ,రవి,ప్రశాంత్, ,సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో..

కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ అద్వ ర్యం లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతిని పురస్కరించుకొని కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు,ఈ సందర్భంగా , జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల గట్టయ్య మాట్లాడుతూ,హరిజన, గిరి జన ప్రజలు స్వేచ్ఛగా తిరుగు తున్నారంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం,బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ లభించిందని. అలాంటి మహానుభావుడు లేకుండా ఉండుంటే ప్రస్తుతం బడుగు బలహీన వర్గాలు అంటరానితనంలో కృంగి పోయేవని అంబేద్కర్ ను ఆయన కొని యాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, కొత్తగూడ టౌన్ ఎంపీ టీసీ హలావత్ సాలుకి సురేష్, లక్ష్మయ్య, సమ్మయ్య తదితరు లు పాల్గొన్నారు.

# పొంగులేటి శీనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించిన.. యాదవుల, కురుమలకు కృతజ్ఞతలు..

### పొంగులేటి ప్రధాన అనుచరుడు

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

పాలేరు నియోజకవర్గం లోఉన్న దాదాపు 40,000 మంది ఉన్న యాదవ కురుమలు అత్యధిక మెజార్టీతోపొంగులేటి, శీనన్నను గెలిపించారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే కాంగ్రెస్ పార్టీ హయాంలో యాదవ కురుమల సమస్యలు పరిష్కరించుకుందామని, గతంలో మాయమాటలు చెప్పి మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వంకు మన సత్తా చూపించి, ఓడించగలిగామని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యాదవ కురుమల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం యాదవ కురుమల తో పాటు బడుగు బలహీన వర్గాల వారిని బంగారు తెలంగాణ లక్ష్యంగా కులవృత్తులను అభివృద్ధి పరుస్తానని, ఎన్నో మోసపు వాగ్దానాలు చేసిన బి ఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత ఏరు దాటాక తెప్పను తప్పలేసినట్లుగా మోసం చేయడం జరిగిందని, వాస్తవానికి 1993లో కాంగ్రెస్ పార్టీ హయాంలో గొర్రెల సంఘాలు ఏర్పాటుచేసి నిధులు మంజూరు చేసి, 2006లో ఫెడరేషన్ ఏర్పాటు చేసి యాదవ కురుమల్ని అభివృద్ధి పథంలో నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం అని, మన సమస్యలపై పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిందని, తెలిపారు. యాదవ కురుమలకు బ్యాంక్ గ్యారంటీ లేకుండా ఎన్ ఎల్ ఎం స్కీంను వర్తింప చేయాలని,

### డీడీలు కట్టిన వారికి నేరుగా ఎకౌంట్లో నగదు

జమ చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559,1016 జీవోలను అమలు చేయాలని, గొర్రెల మార్కెట్ యార్డును అభివృద్ధి పరచాలని, కమ్యూనిటీ హాలు నిర్మించాలని, జీవాల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన శ్రీనివాస్, బమ్మిడి శ్రీనివాస్, చిలకల భూషయ్య, చిలకల వెంకయ్య, కనక బండి రమేష్ మల్లెబోయిన ఉపేందర్, చిలకల లింగయ్య కొమ్మెర నాగేశ్వరరావు, ఎల్లావుల లింగయ్య మీగడ లింగరాజు, రేఖ, మురళి, మేకల శ్రీను, మన్నె నరేష్, మేకల సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం...

### పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని, గత ప్రభుత్వం తండాల ను గ్రామపంచాయతీలుగా విభజించడమే జరిగింది తప్ప ప్రత్యేక నిధులు గాని, పంచాయతీ భవనాలు గాని మంజూరు చేయకపోవడం వలన. గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, సమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను ప్రగతి పదంలో తీర్చిదిద్దుకున్నామని పొంగులేటి ప్రధాన అనుచరుడు మేకలమల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం పండితాపురం గ్రామంలో బండిపాడు రాయగూడెం రుక్కి తండా గ్రామాల ప్రజలు జరిపిన సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి కోరం కనకయ్యను ఉమ్మడి ఖమ్మం జిల్లా లో రికార్డు స్థాయిలో అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,గత ప్రభుత్వం గిరిజన తండాలన అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి, కేవలం పంచాయతీలుగా గుర్తించి, వాటి అభివృద్ధి కొరకు రకరకాల వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని, గ్రామంలో అంతర్గత రోడ్లు, వీధిలైట్లు సౌకర్యం,

నీటి సౌకర్యం లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, అందుకే మాట ఇచ్చి మోసం చేసిన గత ప్రభుత్వాన్ని, గద్దె దించడం జరిగిందని, గ్రామాల సమస్యల్ని కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువెళ్లి పొంగులేటి శ్రీనన్న, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని, అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ ఓడిపోయిందని, పార్టీ సానుభూతిపరులు ఉక్రోషంతో, ఆవేశంతో గతంలో లాగా దౌర్జన్యాలు చేసే అవకాశం ఉందని, ఎవరు ఎలాంటి తొందర పడకుండా శాంతిభద్రతల సమస్యలను మనం, కాపాడవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో దారావత్ హరిచంద్ర,కొప్పుల వెంకన్న పరిమిశెట్టి సాంబయ్య, ఉబ్బని రాములు, చిన్నబోయిన సత్యం, కోట పెద్దరాజు లకావత్ రాములు, భానోత్ దేవ్ సింగ్ భానోత్ ధాన్య, బానోత్ పెద్ద దేవ్ సింగ్, బానోత్ అశోక్, కానబోయిన బిక్షం, గుగులోత్ బాసు గుగులోతు లాల్ సింగ్, కుర్సం రవి ముత్తబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూకాశ్మీర్ బిల్లులకు బీఆర్ఎస్ మద్దతు..

- ఎస్సీ రిజర్వేషన్ కు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది..
- 2014లోనే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, కేంద్రానికి పంపాం..
- అప్పటి నుంచి కేంద్రం వద్దనే బిల్లు పెండింగ్..
- వడ్డెరలను ఎస్టీలుగా గుర్తించాలి..
- లోక్ సభ లో రిజర్వేషన్ జరిగిన చర్చలోఎంపీ నామ నాగేశ్వరరావు




ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ, జమ్మూకాశ్మీర్ రిజర్వేషన్ ( అమె%శీ%డ్మెంట్ ) బిల్లు తో పాటు జమ్మూ కాశ్మీర్ రీఆర్గనేషన్ ( అమె%శీ%డ్మెంట్) బిల్లులకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ రెండు బిల్లులపై గురువారం లోక్ సభలో జరిగిన చర్చలో ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ లకు సంబంధించి దేశంలో జన గణన కార్యక్రమాన్ని సత్వరమే చేపట్టాలని నామ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ కు సంబంధించి తెలంగాణా ప్రభుత్వం 2014, నవంబర్ 29నే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు గుర్తు చేశారు. అప్పటి నుంచి ఈ బిల్లు కేంద్రం వద్దనే పెండింగ్ లో ఉందని నామ పేర్కొన్నారు.

### తెలంగాణా అసెంబ్లీ సీట్ల సంగతి తేల్చండి...

జమ్మూ కాశ్మీర్ బిల్లులను ఆమోదించడం సమర్థనీయమే కానీ ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణా కు సంబంధించి కేంద్రం వద్ద అనేక అంశాలు పెండింగ్ లో ఉన్నాయని నామ తెలిపారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 153కు పెంచాల్సి ఉండగా, ఇంతవరకు పెంచలేదని , ఈ అంశాన్ని త్వరితగతిన తేల్చాలని అన్నారు. అలాగే ఏపీకి సంబంధించి 175 అసెంబ్లీ స్థానాలను 225కి పెంచుతామని అన్నారని నామ పేర్కొన్నారు..

### ఎస్టీలుగా వడ్డెరలు.

రిజర్వేషన్లు గురించి ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణా లో బీసీలుగా ఉన్న వడ్డెర కులస్తులను ఎస్టీలుగా పరిగణిస్తూ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని నామ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.వీరు కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీలుగా కొనసాగుతున్న అంశాన్ని నామ గుర్తు చేశారు. వారి సామాజిక ఆర్థిక అంశాలు, పరిస్థితులను పరిగణలోకి తీసుకుని, వారిని ఎస్టీ జాబితాలో చేరుస్తూ నిర్ణయం తీసుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.

# తెలంగాణలో మరో ఎన్నికల సమరం...

### సర్పంచ్ ఎన్నికలకు రంగం సిద్ధం...

జనవరి ఫిబ్రవరిలో ఎన్నికల నిర్వహణ.!!

రాజన్నసిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-06(అక్షరం న్యూస్)

అసెంబ్లీ ఎన్నికలు ముగిపోయిన వెంటనే తెలంగాణలో మరో ఎన్నికల పండగ మొదలు మొదలైంది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి షురూ అయింది. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరిలో సర్పంచ్ ఎలక్షన్లు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ మేరకు సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్లపై వివరాలు పంపించాలని జిల్లా అధికారులను స్టేట్ ఎలక్షన్ కమిషన్ కోరింది. ఎలక్షన్ కమిషన్కు సర్పంచ్ వార్డ్ మెంబర్ల రిజర్వేషన్లపై వివరాలను గ్రామ కార్యదర్శిలు పంపించారు

కాగా రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 2019లోఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం 1 ఫిబ్రవరి 2024తో ముగియనుంది అసంబ్లీ ఎన్నికల ప్రచారంలో నే ఆశా వహులు సర్పంచ్ పోటీలో ఉంటున్న అని మద్దతు తనకే ఇవ్వాలని కోరారు.

### గతంలో....

గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. పంచాయతీరాజ్ శాఖ ఈ మేరకు ఎస్టీ, ఎస్సీ, బీసీ కోటాను జిల్లాలవారీగా ఖరారు చేసింది. పంచాయతీల్లో 50 శాతానికి లోబడే రిజర్వేషన్లు ఉండాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో బీసీలకు 22.8 శాతం, ఎస్సీలకు 20.5 శాతం, ఎస్టీలకు 6.7 శాతం రిజర్వేషన్లు నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఏజెన్సీ, వంద శాతం ఎస్టీ జనాభా



ఉన్న పంచాయతీలు, సాధారణ రిజర్వేషన్లతో కలిపి ఈసారి ఎస్టీలకు ఎక్కువ సంఖ్యలో సర్పంచ్ స్థానాలు రిజర్వ్ అయ్యాయి.ఇక అన్ని కేటగిరీల్లోనూ 50 శాతం పంచాయతీలను మహిళలకు కేటాయించారు. రాష్ట్రంలో మొత్తం 12,751 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో గిరిజన ప్రాంతాల(షెడ్యూల్)కు సంబంధించిన 1,281 పంచాయతీలను ఎస్టీలకు కేటాయించారు. అలాగే వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న 1,177 సర్పంచ్ స్థానాలను కూడా వారికే రిజర్వ్ చేశారు. ఇవి తీసేయగా మిగిలిన 10,293 పంచాయతీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ కోటా ప్రకారం రిజర్వేషన్లు నిర్ధారించారు. దీంతో ఎస్టీలకు 688, ఎస్సీలకు 2,113, బీసీలకు 2,345 సర్పంచ్ స్థానాలు రిజర్వ్ అయ్యాయి. మొత్తమ్మీద అందరి కంటే అత్యధికంగా ఎస్టీలకు 3,146 పంచాయతీలు దక్కాయి.

ఇక 50 శాతం అన్‌రిజర్వ్‌డ్ కోటా కింద 5,147 సర్పంచ్ స్థానాలు ఉన్నాయి. వీటిలో అన్ని వర్గాలవారు పోటీ చేసే అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వుడ్.. అన్ని కేటగిరిల్లోనూ సగం స్థానాలను(6,378) మహిళలకు కేటాయించారు. అలాగే జనరల్‌కు కేటాయించిన 6,373 స్థానాల్లో కూడా మహిళలు పోటీచేసే అవకాశం ఉంటుంది. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చివరిసారి గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగాయి. అప్పటి మాదిరిగానే ఇప్పుడు కూడా మహిళలకు అన్ని కేటగిరీల్లో 50 శాతం సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలను ఖరారు చేశారు. 2018 లో రెండు సార్లు ఒకే రిజర్వేషన్లు ఉండాలని జీఓ తీసుకరవడం తో ప్రస్తుతం జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు మార్చవచ్చునని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా వేచి చూడాల్సిందే..



## ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా పందిర్ల శ్రీనివాస్ గౌడ్ నియామకం

రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /డిసెంబర్ :6

మండల కేంద్రానికి చెందిన పందిర్ల శ్రీనివాస్ గౌడ్ ను ఎల్లారెడ్డిపేట మండల అధికార ప్రతినిధిగా నియమించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలు కష్టపడి పనిచేసిన వారందరికి సముచిత గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అనంతరం నియమాక పత్రం అందజేశారు.కార్యక్రమం లో నాయకులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్



రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /డిసెంబర్ :6

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ వివాహ మహొత్సవంలో పాల్గొని బుధవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి బొమ్మకంటి భాస్కర్ జ్యోతి దంపతుల ఏకైక కుమారుడు డాక్టర్ అభినయ్ వివాహామహొత్సవం సందర్భంగా వారి స్వగృహంలో నూతన వరుడిని ఆశీర్వదించారు. అనంతరం రైతు చర్చా మండలి లో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మిర్యాల్ కార్ శ్రీనివాస్ కీర్తిశేషులు రూప రాణి దంపతుల కూతురు సృజన శ్రీ కాంత్ ల వివాహామహొత్సవం లో కేటీఆర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మాజీ మంత్రి కేటీఆర్ వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక కిషన్ , జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు, సెస్ డైరెక్టర్ మండల అధ్యక్షులు వరుస కృష్ణాహరి , ఎంపీటీసీ సభ్యులు పందిళ్ళ నాగరాణి పర్శరాములు గౌడ్, ఎలగందుల అనసూయ నరసింహులు , సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుల్లపల్లి నరసింహారెడ్డి, అందె సుభాష్, పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, నాయకులు నర్సయ్య, కిషన్, రాజం , హసన్ , శ్రీనివాస్ యాదవ్ , బాల్ రెడ్డి లక్ష్మణ్, సందీప్, శివరామకృష్ణ , మహిళా మండల అధ్యక్షురాలు అప్సరా అజ్జు , సిత్యా నాయక్ , రాజు నాయక్ , జబ్బర్, మజీద్ , వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిప్పలపల్లిలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-06(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కోమ్మెట రాజమల్లు ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత. భారత రత్న బాబాసాహెబ్ డా.బి ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలు ముందు కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడెపు జ్యోతి ఎల్లం ,మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య , ఉప సర్పంచ్ చందన లక్ష్మి, ప్యాక్స్ డైరెక్టర్ గాడిచెర్ల రామచంద్రము,గ్రామ శాఖ అధ్యక్షుడు కంచర్ల రాజలింగం గౌడ్, మాచెట్టి లక్ష్మణ్, బాపురెడ్డి,గాడిచెర్ల కిషన్,శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్,సుమన్,హనుమయ రాజయ్య శ్రీనివాస్,సతీష్, నంది,లింగం,బాలకొమురయ్య,భాస్కర్,దేవరాజు ,దేవయ్య మల్లయ్య నర్సయ్య, చంద్రయ్య, శ్రీకాంత్, గ్రామంలో వివిధ కూల సంఘల నాయకులు యువకులు గ్రామ పెద్దలు అంబేద్కర్ కుల సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /డిసెంబర్ :6

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కొనియాడారు.బుదవారం అంబేద్కర్ 67 వ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పట్టణ శాఖ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, నాగరాణి, అనసూయ, ఎలగందుల నర్సింలు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడ్ల సందీప్, పందిర్ల పరుశురాం గౌడ్, అజ్జు, మేగి నర్సయ్య తదితరులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## సీఎం గా రేవంత్ రెడ్డి ఎంపిక పట్ల కృతజ్ఞతా ర్యాలీ



రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట్ /అక్షరం న్యూస్ /డిసెంబర్ :6

తెలంగాణ రెండో నూతన ముఖ్యమంత్రి గా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చినందుకు కృతజ్ఞతాపూర్వకంగా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఏఐసీసీ తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని భరోసా కల్పించారు. ప్రజలకు స్వేచ్ఛ పాలన అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రగతి భవన్ ప్రజాభవన్ గా మారుతుందన్నారు. ర్యాలీ కార్యక్రమం కిషన్ దాస్ పేట నుండి ఎల్లారెడ్డి పేట బస్ స్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, నాయకులు చెన్ని బాబు, బుచ్చిలింగం సంతోష్ గౌడ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, పుల్లయ్య గారి తిరుపతి గౌడ్, బానోత్ రాజు నాయక్, గంట రమేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో శ్రీధర్‌బాబుదే హవా

**పుట్టా మధుకర్ తీరుతో ప్రజల్లో అసహనం**

పెద్దపల్లి,డిసెంబ6అక్షరంన్యూస్)

మంథనిలో పరిస్థితి ఇప్పుడు మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అనుకూలంగా మారింది. ఆయనపై కేసులు పెట్టి వేధించడం, అనవసరంగా కేసుల్లో ఇరికించడం వంటి చర్యల కారణంగా మంథనిలో బిఆర్ఎస్ పట్ల తీవ్ర వ్యతిరేకత వచ్చింది. గతంలో శ్రీధర్ బాబుకు అనుచరుడుగా ఉన్న పుట్టా మధుకర్ తరవాతి కాలంలో బిఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యే అయ్యారు. అయితే అది ఎంతోకాలం నిల్వలేదు. గత అసెంబ్లీ ఎన్నిరల్లోనూ..తాజా అసెబంలీ ఎన్నికల్లోనూ శ్రీధర్ బాబు మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు ఆయనను స్పీకర్ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం దాదాపుగా నిర్ణయించినట్లు సమాచారం. స్థానికంగా పుట్టా మధుకర్ తీరుతో ప్రజలు అనూహ్యంగా మళ్లీ శ్రీధర్‌బాబు మంచితనాన్ని గుర్తించి ఆయనకు అండగా నిలిచారు. కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గ చూపారు. అయనకు పరిస్థితులు కూడా కలసి వచ్చాయి. మంథనిలో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పుట్ట మధులు ముచ్చటగా మూడోసారి తలపడ్డారు.. 2009 ఎన్నికల్లో ప్రత్యర్థులుగా ఎన్నికల గోదాలోకి దిగిన శ్రీధర్‌బాబు, మధులు వరుసగా మూడోసారి పోటీకి సిద్ధమయ్యారు. గత రెండు ఎన్నికల్లో టిఆర్ఎస్ తరఫున మధు గెలుపొందారు. 2009లో దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్ నుంచి, పుట్ట మధు ప్రజారాజ్యం నుంచి పోటీపడగా, మధుపై శ్రీధర్‌బాబు విజయం సాధించారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో శ్రీధర్‌బాబు కాంగ్రెస్ నుంచే పోటీ చేయగా, మధు టీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగారు. ఆ ఎన్నికల్లో శ్రీధర్‌బాబుపై పుట్ట మధు గెలుపొందారు. ఆ తరవాత 2018, 2023లో మళ్లీ శ్రీధర్ బాబు గెలుపొందారు. సింగరేణి కార్మకులకు ఆయన వెన్నంటి నిలవడం ప్లస్ పాయింట్‌గా మారింది.

## నిజాం షుగర్స్ బాధ్యత మాదే

**రైతులకు అండగా చర్యలు ఉంటాయి**

**మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి హామీ**

నిజామాబాద్,డిసెంబర్6(అక్షరంన్యూస్)

బిఆర్ఎస్, బీజేపీ పార్టీ లాగా తమ కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇవ్వదని మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను మభ్యపెట్టి, లేనిపోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ప్రజాధానాన్ని దుర్వినియోగం చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఈ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో 100రోజులో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని చెప్పి ఇచ్చిన హామీని కెసిఆర్ తుంగలో తొక్కిందన్నారు. ఫ్యాక్టరీ విషయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్లామని, పార్టీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. దీనిపై ఇప్పుడు మళ్లీ తమ దృష్టి సారిస్తామని ఆయన అన్నారు. అలాగే చెరకు రైతులకు అండగా ఉంటామని అన్నారు. అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని అన్నారు. అన్ని పంటలకు బీమా సౌకర్యం కల్పించి బీమా సొమ్మును కూడా

ప్రభుత్వమే భరిస్తుందన్నారు. పేదల సొతింటి కలను సహకారం చేసేందుకు కొత్తగా ఇళ్లు కట్టుకునే వారికి రూ.5లక్షలు ఆర్థికసా యం అందిస్తామన్నారు.

## ఎంపి పదవికి రేవంత్ రాజీనామా

- స్పీకర్ ఓంబిర్లాకు రాజీనామా లేఖ అందచేత
- బిజెపికి చెందిన మరో పదిమంది ఎంపిల రాజీనామా
- వీరంతా ఆయా రాష్ట్రాల ఎమ్మెల్యేలుగా ఎన్నిక

న్యూఢిల్లీ,డిసెంబర్6(అక్షరంన్యూస్)

తెలంగాణ సీఎంగా ఎంపికైన సీఎల్పీ నేత, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పీకర్ ఓంబిర్లా ను కలిసి ఎంపీ పదవికి రాజీనామా చేశారు. స్పీకర్‌ని కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. నేడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఎంపీ పదవికి రేవంత్‌రెడ్డి రాజీనామా చేశారు. మంగళవారం కాంగ్రెస్ హై కమాండ్ సీఎం అభ్యర్థిగా రేవంత్‌రెడ్డిని ప్రకటించడంతో హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఏఐసీసీ అగ్రనేతలతో తన క్యాబినేట్ కూర్పుపై చర్చించినట్లు సమాచారం. అనంతరం కాంగ్రెస్ ముఖ్య నేతలను కలిసి తన ప్రమాణ స్వీకారానికి రావాలని ఆహ్వానించారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే బీజేపీలో కీలక పరిమాణం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన 12 మంది బీజేపీ ఎంపీలలో గెలుపొందిన 10 మంది ఎంపీలు తమ పార్లమెంటు సభ్యత్వానికి బుధవారంనాడు రాజీనామా చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశం అనంతరం వీరు తమ రాజీనామాలు సమర్పించారు. పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేసిన ఎంపీలలో మధ్యప్రదేశ్ నుంచి గెలిచిన నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్, రాకేష్ సింగ్, ఉదయ్ ప్రతాప్, రీతీ పాథక్, ఛత్తీస్‌గఢ్ నుంచి అరుణ్ సవో, గోమతి సాయి, రాజస్థాన్ నుంచి రాజ్యవర్ధన్ రాథోడ్, కిరోడి లాల్ మీనా ఉన్నారు. తోమర్, పటేల్ కేంద్ర మంత్రివర్గానికి కూడా రాజీనామా చేశారు. కిరోడి లాల్ మీనా రాజ్యసభకు రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి రేణుకా సింగ్, మహంత్ బాలక్‌నాథ్ కూడా లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ రాజీనామాల పర్యం చోటుచేసుకుంది.

# ప్రమాణస్వీకారం అనంతరం ఆరు గ్యారెంటీలపై సంతకం

**నేడు రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం**

- మధ్యాహ్నం 1.04 నముషాలకు ప్రమాణ కార్యక్రమం
- ఎల్బీ స్టేడియంలో ప్రమాణానికి భారీగా ఏర్పాట్లు
- కాంగ్రెస్ అగ్రనేతలతో పాటు, పలువురు సిఎంలకు ఆహ్వానాలు
- మాజీ సిఎం చంద్రబాబు నాయుడకు కూడా ఆహ్వానం
- కోదండరామ్ సహా మేధావులకు ఆహ్వానాలు
- అమలరుల కుటుంబాలకు ప్రత్యేక పిలుపు



హైదరాబాద్, డిసెంబర్6 అక్షరంన్యూస్)

తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణం చేయనున్నారు. ఎల్బీ స్టేడియం వేదికగా ఆయన మధ్యాహ్నం ఒంటిగంటా నాలుగు నిముషాలకు ప్రమాణం చేయనున్నారు. గవర్నర్ తమిళసై ఆయనతో ప్రమణాం చేయిస్తారు. ఈ మేరకు ఎల్బీ స్టేడియంలో భారీగా ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను సిఎస్ శాంతికుమారి, పోలీస్ అధికారులు పరిశీలించారు. రేవంత్ పేరును కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసిన దరిమిలా దివంతగ వైఎస్ సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ..ఎల్బీ స్టేడియంలో ప్రమాణం చేయబోతున్నారు. అలాగే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేయబోతున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో మలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేయబోతున్నారు. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేసారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ,ప్రియాంక గాంధీ, సోనియా తదితరులను కలిసి ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. సోమవారం జరిగిన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు చెప్పిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న అధిష్ఠానం రేవంత్‌ను సీఎల్పీ నేతగా ఎంపిక చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దిల్లీలో ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా ప్రచారం జరిగినప్పటికీ, కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో కొంత ప్రతిష్టంభన కొనసాగుతూ వచ్చింది. గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో సమావేశమైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా సీఎల్పీ ఎంపిక నిర్ణయాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగిస్తూ సోమవారం ఏక వాక్య తీర్మానం చేశారు. దీన్ని భట్టి విక్రమార్క, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు బలపరిచారు. సీఎల్పీ తీర్మానాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అధిష్ఠానానికి చేరవేశారు. దీనిపై మంగళవారం సుదీర్ఘంగా చర్చించిన అగ్రనేతలు రేవంత్‌ను సీఎంగా ఎంపిక చేశారు. మంత్రివర్గంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై చర్చించేందుకు రేవంత్‌ను కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీకి రావాలని సూచించింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. అంచెలంచెలుగా రాజకీయంగా ఎదిగిన రేవంత్ రెడ్డి అనతికాలంలోనే సిఎం కాబోతున్నారు. తక్కువ కాలంలో రాజకీయంగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించబోతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ సభాపక్ష నేత రేవంత్ రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. అయితే ప్రమాణ స్వీకారం సమయంలో స్వల్ప మార్పు జరిగింది. ఉదయం 10.28 నిమిషాలకు ప్రమాణం చేయాలని ముందుగా నిర్ణయించగా దానిని మధ్యాహ్నం 1.04 నిమిషాలకు మార్చారు. ఈ విషయాన్ని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కూడా ప్రత్యేకంగా కలిసి ఆహ్వానం పలికారు. మరోవైపు క్యాబినెట్ కూర్పుపై చర్చ జరగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ లీ తెలిపారు. ఇదిలావుండగా రేవంత్ ప్రమాణస్వీకారానికి సంబంధించి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ప్రమాణస్వీకార కార్యక్రమ ఏర్పాట్లు శరవేగం గా సాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి.. రేవంత్ ఆహ్వానం పంపారు. ఆయనతోపాటు ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు రాష్ట్రాల సీఎంలు, మాజీ సీఎంలు, వివిధ రాజకీయ పార్టీల నేతలకు టీపీసీసీ ఆహ్వానాలు పంపింది. వీరిలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, ఏపీ సీఎం వైఎస్ జగన్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తదితరులు ఉన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను రేవంతే స్వయంగా వెళ్లి ఆహ్వానించారు. వారితో పాటు కాంగ్రెస్ గెలుపులో కృషి చేసిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తదితర మంత్రులను ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానించారు. వీరితోపాటు హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకూ టీపీసీసీ ఆహ్వానం పంపింది. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, కంచె ఐలయ్యతో పాటు వివిధ కుల సంఘాల నేతలు, సినీ ప్రముఖులకు ఆహ్వానాలు వెళ్లాయి.

# తెలంగాణలో టిడిపి ఇక అంతర్ధానమే

**నేతలు జారుకోవడంతో పార్టీ ఖాళీ**

**పార్టీ బలోపేతంపై ఆశలు వదులుకున్న బాబు**

హైదరాబాద్,డిసెంబర్6(అక్షరంన్యూస్)

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ప్రభ ఇప్పుడు పూర్తిగా మసకబారినట్లే. అందులో ఉన్న నాయకులు ఎవరు కూడా పెద్దగా ప్రభావితం చేసే స్థాయిలో లేరు. ఎన్నికలకు ముందు పార్టీలో ఉన్న నేతలంతా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో చేరారు. అలాగే కొందరు సైలెంట్ అయ్యారు. పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కేసలుతో జైలుకు వెళ్లడం కూడా ఓ కారణంగా చూడాలి. ఇప్పుడు ఇక్కడ పార్టీని ముందుకు తసీఉకుని వెళ్లే ఆలోచనలో కూడా బాబు ఉన్నట్లు లేదు. ఇకపోతే కొన ఊపిరితో ఉన్న ఆ పార్టీని దెబ్బ కొట్టాలనుకుంటున్న సిఎం కెసిఆర్‌కు పనిలేకుండా రేవంత్ కాగల కార్యం గంధర్వులు చేసె అన్న చందంగా చేసి పెట్టారు. తెలంగాణలో టిడిపి ఎంతో కొంత బలపడాలన్నది ఇక కాని పని. ఎందుకంటే టిడిపిలో ఉన్న వారంతా కొందరు బిఆర్ఎస్‌లో చేరగా మిగిలిన వారంతా కాంగ్రెస్‌లో చేరారు. ఓటర్లు కూడా కాంగ్రెస్ వైపు మళ్లారని ఇటీవలి ఎన్నికల ఫలితాల్లో తేలింది. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి అంతో ఎంతో కొంత ఓటు బ్యాంకు ఉంది. అయితే అది ఎవరికి వెళుతుందన్న దనిపై చర్చలు సాగాయి. గతంలో అది బిఆర్ఎస్‌కు బదిలీ

అయ్యింది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు,ఎంపిలు బిఆర్ఎస్‌లో చేరడం వల్ల చాలామంది అటువైపుగా వెళ్లారు. కెసిఆర్ పిలుపుతో అనేకులు పార్టీ మారారు. పరిస్థితి మారడంతో చాలామంది కొందరు రేవంత్ రెడ్డితో కాంగ్రెస్‌లోకి వెళ్లారు. వీరంతా ఓటుబ్యాంకుగా మారారని ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. ఎన్టీఆర్‌పై అభిమానంతో కాకున్నా..ఓట్ల కోసం కెసిఆర్ ఆయన పథకాలను కొన్నింటిని పదేపదే స్మరించినా లాభం లేకుండా పోయింది. చివరకు టిడిపి తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను పార్టీలో చేర్చుకున్నారు. రాజకీయాలలో అలాంటి సెంటిమెంట్లకు తావు ఉండదు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని నిలబెట్టడానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పెద్దగా ప్రయత్నాలు చేయడం లేదు. ఎందుకంటే తెలంగాణలో పార్టీ గురించి ఆలోచిస్తూ కూర్చుంటే ఏపీలో తన రాజకీయ భవిష్యత్తుతో పాటు, తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుంది. అంతేకాకుండా చంద్రబాబును ఆంధ్రా ప్రాంత నాయకుడిగా మాత్రమే తెలంగాణ ప్రజలు చూస్తున్నందున ఆయన స్వయంగా వచ్చి కూర్చున్నా పార్టీని బతికించడం కష్టం. ఈ పరిస్థితులలో తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులు మాత్రమే పార్టీని గట్టెక్కించుకోవడం కోసం ప్రయత్నించడం లేదా, రేవంత్‌లా దారి చూసుకోవడం తప్పదని గుర్తించారు. రేవంత్ కూడా వ్యవూహాత్మ కంగా వారందనినీ కాంగ్రెస్‌లో చేర్చుకున్న తుమ్మల, మండవ లాంటి వారిని చివరి నిముషంలో పార్టీకి రప్పించారు. తెలంగాణకు చెందిన తెలుగుదేశం నాయకులు అధికారానికి దూరమై 14 ఏళ్లు అవుతోంది. కమ్యూనిస్టుల తరహాలో అధికారంపై ఆశ లేకుండా, పార్టీని అంటిపెట్టుకుని ఉండే పరిస్థితి సంప్రదాయ రాజకీయపార్టీల నాయకులకు ఉండదు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మనుగడ సాగించినా, సాగించకపోయినా చంద్రబాబుకు కూడా వచ్చే నష్టం లేదు.

# ఎల్బీ స్టేడియంలో సిఎం ప్రమాణ స్వీకారోత్సవం

**ఏర్పాట్లపై సిఎస్ శాంతికుమారి ఉన్నతస్థాయి సమీక్ష**

**ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలకు ఆదేశం**

హైదరాబాద్,డిసెంబర్6(అక్షరంన్యూస్)

ఎల్‌బీస్టేడియంలో గురువారం సిఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి, మంత్రి మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సచివాలయంలో సమావేశం నిర్వహించి సమీక్షించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సి.ఎస్ కోరారు. ప్రమాణస్వీకారానికి వచ్చే వారికి తగిన బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అగ్నిమాపక యంత్రాలు, అగ్నిమాపక శకటాలను వేదిక వద్ద ఉంచాలి. వేదికను శుభ్రపరచడం, త్రాగు నీరు ఫాగింగ్ చేయడం వంటివి చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఎల్బీ స్టేడియం వద్దకు వెళ్లే రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. అదేవిధంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ రవిగుప్తా, హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్యా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీలు ఓ రిజ్వీ, శైలజా రామయ్యర్, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, సెక్రటరీ శేషాద్రి, సెక్రటరీ శ్రీనివాస్ రాజు, కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.



తరవాత ఏర్పాట్లపై సీ.ఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో ఎల్.బి. స్టేడియంలో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి డీజీపీ రవిగుప్తా, అడిషనల్ డీజి లు సీ.వి.ఆనంద్, శివధర్ రెడ్డి, నగరపోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా, ముఖ్య కార్యదర్శులు శైలజా రామయ్యర్, రిజ్వి, జలమండలి ఎం.డి దాన కిషోర్,

జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, రాజ్ భవన్ కార్యదర్శి సురేంద్రమోహన్ , వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మల్లు రవి, వెం నరేందర్ రెడ్డి,అంజన్ కుమార్ యాదవ్, శ్రీమతి మున్నీ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ఇతర ప్రముఖులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని అన్నారు, స్టేడియంలో మంచినీటితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొంటున్నారని, వారికి ప్రత్యేకంగా గ్యాలరీలతోపాటు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. వాహనాల పార్కింగ్, బందోబస్త్ లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు**

విజయవా,డిసెంబర్6అక్షరంన్యూస్)

అధికారులూ క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. బుధవారం నాడు జిల్లాలో పంట నష్టం, సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ... పంట నష్టం వాటిల్లకుండా సలహాలు సూచనలు అందించాలి. ప్రభుత్వం పరంగా పూర్తి భరోసా ఉంటుందనే విషయాన్ని వివరించాలి. అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య చర్యలనూ ముమ్మరం చేయాలి. జిల్లాలో ఖరీఫ్‌లో 41,163 హెక్టార్లలో వరి సాగు చేయగా ఇప్పటికే 10 వేలకు పైగా హెక్టార్లలో కోతలు జరిగాయని చెప్పారు. 28,979 హెక్టార్లలో పత్తి, 20,085 హెక్టార్లలో మిరప వేశారన్నారు. పంట పొలాల నుంచి వరద నీటిని తక్షణం బయటకు పంపేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు.

## పశ్చిమలో 15వేల ఎకరాల్లో పంటనష్టం: మంత్రి

భీమవరం,డిసెంబర్6(అక్షరంన్యూస్)

పశ్చిమలో మిచౌనీగ్ తుఫాన్ కారణంగా15000 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం నాడు నర్సాపురం తీరంలో నష్టపోయిన పంట పొలాలను మంత్రి కారుమూరు, చీఫ్ విప్ ముదునూరి, ఆర్డీవో అంబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరు మాట్లాడుతూ... రైతులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుంది. తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం. రైతులను ఇబ్బంది పెడితే మిల్లర్లపై చర్యలు తీసుకుంటాం. త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నష్టపరిహారంపై సాయం ప్రకటిస్తారని మంత్రి కారుమూరు నాగేశ్వరరావు తెలిపారు.

## నీటమునిగిన పంటలను పరిశీలించిన జనసేన,టిడిపి

కాకినాడ,డిసెంబర్6(ఆఅక్షరంన్యూస్)

అనపర్తి నియోజకవర్గం పెదపూడిలో నీట మునిగిన వరి పంటలను టీడీపీ – జనసేన బృందం పరిశీలించింది. పెదపూడి మండలం సంపర – కాండ్రేగుల గ్రామాల పరిధి ఆయకట్టులో మిచౌంగ్ తుఫాన్ వల్ల వర్షాలకు తడిసి పాడైన పంటలను మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి పరిశీలించారు. రోజుల తరబడి నీరు ఉండడంతో పలుచోట్ల వరి పంట కుళ్లిందని చెప్పారు. అన్నదాతలను ప్రభుత్వం పట్టించుకోక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పంట పరిశీలనకు రాకపోవడంపై ప్రశ్నించారు. తక్షణమే తడిసిన ధాన్యాన్ని కొని నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వైసిపి పాలనలో దళితులపై దాడులు

**టిడిపి నేత ఎంఎస్ రాజు వెల్లడి**

అమరావతి,డిసెంబర్6(అక్షరంన్యూస్)

వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో దళితులపై 6 వేలకు పైగా దాడులు జరిగాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఎం.ఎస్ రాజు తెలిపారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు 150 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారు. దళిత దీనజనోద్ధారకుడిలా ఊదరగొట్టే జగన్ పాలనలో వారానికి 4 గురు హత్యలకు, 6 గురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై దాడుల్లో ఏపీ దక్షిణాది రాష్ట్రాల్లోనే అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. నేరాల్లో దేశంలో ఏపీ 7వ స్థానంలో ఉంది. దళితులపై దాడులకు సంబంధించి కేంద్ర నేరగణాంక సంస్థ తెలిపిన వివరాలపై, టీడీపీ చెబుతున్న లెక్కలపై సాక్షికి అనుమానం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. దళిత–గిరిజనులపై వైసీపీకు, సాక్షి యాజమాన్యానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దీనిపై స్పందించాలని ఎం.ఎస్ రాజు డిమాండ్ చేశారు.

## చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

తాజా రాజకీయాలు పొత్తులపై చర్చలు

భేటీలో పాల్గొన్న నాదెండ్ల, లోకేశ్

హైదరాబాద్,డిసెంబర్6(అక్షరంన్యూస్) జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ చంద్రబాబుతో మరోసారి భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో ఈ భేటీ జరిగింది. పవన్‌తో పాటు నాదెండ్ల మనోహర్ ఉన్నారు. వర్షాల కారణంగా పాదయాత్రకు విరామం ఇచ్చి హైదరాబాద్ వచ్చిన నారా లోకేష్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. వచ్చే మార్చిలోనే సాధారణ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో .. కూటమిగా చేయాల్సిన పనులు, సీట్ల సర్దుబాటు, ఇతర ఎన్నికల వ్యూహాలపై వీరు మాట్లాడుకున్నట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు జైలు నుంచి విడుదలైన తర్వాత పవన్ కల్యాణ్ మొదటి సారి

చంద్రబాబుతో సమావేశం అయ్యారు. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ ఇచ్చినప్పుడు పవన్ కల్యాణ్ వరుణ్ తేజ్ వివాహ వేడుకల కోసం ఇటలీలో ఉన్నారు. వచ్చిన తర్వాత సమావేశం అవుతారని అనుకున్నారు కానీ మధ్యంతర బెయిల్ షరతుల కారణంగా విమర్శలు వస్తాయని ఆగిపోయారు. తర్వాత చంద్రబాబు వైద్య చికిత్స కోసం సమయం కేటాయించడంతో పవన్ కల్యాణ్ సమావేశం కాలేకపోయారు. ఈ మధ్యలో టీడీపీ, జనసేన సమన్వయ కమిటీ సమావేశాలు కూడా జరిగాయి. ఇప్పుడు రెగ్యులర్ బెయిల్ రావడంతో చంద్రబాబు ఆలయాల సందర్శనలో ఉన్నారు. వర్షాల కారణంగా శ్రీశైలం పర్యటన వాయిదా పడటంతో హఠాత్తుగా పవన్ కల్యాణ్, నాదెండ్లతో సమావేశం ఖరారయింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుని ఉంటారని భావిస్తున్నారు. సమావేశంలో లోకేష్ కూడా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. లోకేష్ పాదయాత్ర ముగింపు సభలో పవన్ కల్యాణ్ కూడా పాల్గొనాలని ఇప్పటికే నిర్ణయించారు. వచ్చే మూడు నెలల కాలంలో పూర్తి స్థాయిలో టీడీపీ, జనసేన ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కలిసి ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా.. ఉమ్మడి మేనిఫెస్టోన గ్యారంటీ పేరుతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఇప్పటికే సీట్ల సర్దుబాటు పైనా రెండు పార్టీల మధ్య అంతర్గత చర్చలు ప్రారంభమైనట్లుగా చెబుతున్నారు. బలం ఉన్న స్థానాల్లోనే పోటీ చేస్తామని పవన్ కల్యాణ్ చాలా కాలంగా చెబుతున్నారు. అదే సమయంలో బీజేపీని కలుపుకుని వెళ్లే విషయం పైనా చర్చలు జరుగుతున్నాయని భావిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి సర్కార్ కు బీజేపీ ఇలా సహకరిస్తున్నంత కాలం.. ఆ పార్టీతో కలిసి పనిచేయడం సాధ్యం కాదన్న వాదన టీడీపీలో ఉంది.

# కాంగ్రెస్ ఏడాది మాత్రమే అధికారంలో ఉంటుంది

**బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్,డిసెంబర్6(అక్షరంన్యూస్)

తెలంగాణలో బీజేపీకి 8 స్థానాలు ఇచ్చినందుకు ప్రజలకు గోషామహల్ ఎమ్మెల్యే కె. రాజాసింగ్ కృతజ్ఞతలు తెలిపారు. మోసం చేసిన కేసీఆర్‌ను ప్రజలు ఫాంహౌస్ కు పంపించేశారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని మార్చేస్తానన్న కేసీఆర్‌నే ప్రజలు మార్చారని గుర్తు చేశారు. బుధవారం రాజాసింగ్ మీడియాతో మాట్లాడారు. ఏడాది తర్వాత తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్న వేళ రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ రోజులు ప్రభుత్వాన్ని నడపలేదని అన్నారు. ఒక్క ఏడాదికి మించి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండదని, ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం వస్తుందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని అన్నారు. కేసీఆర్ సీఎంగా దిగిపోతూ రాష్ట్రానికి గుంతలు పెట్టి వెళ్లారని, వాటిని పూడ్చడానికే కాంగ్రెస్ కు సరిపోతుందని అన్నారు. పైగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలంటే మరిన్ని అప్పులు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇవన్నీ భరించలేక కాంగ్రెస్ పార్టీలో కల్లోరం రేగి దిగిపోతుందని అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తాము ఆయన విగ్రహానికి నివాళి అర్పించామని అన్నారు. ఇలాగే ప్రతి కార్యాలయంలోనూ నివాళి అర్పిస్తామని అన్నారు. మరి మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు అంబేద్కర్ కు ఒక్కసారి కూడా నివాళి అర్పించలేదని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో అంతర్మథనం

- **సతీష్ కుమార్ ఓటమికి కారణం..?**
- **ఓటింగ్ సరళి పై సమాచార సేకరణ**
- **జీర్ణించుకోలేకపోతున్న గులాబీ కేడర్**





హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 06 (అక్షరం న్యూస్):

అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజవర్గంలో మార్పు దిశగా ఓటరు విలక్షణ తీర్పునిచ్చాడు. అహంకారం చెంప చెల్లుమనిపించేలా ఇచ్చిన తీర్పు రాజకీయ ఉద్దండులను విలవిల్లాడేలా చేసింది. భారత్ రాష్ట్ర సమితి వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన అనేక మంది నాయకులు తమంతటి వారు లేరన్న తీరు వల్లనే ప్రజలు ప్రతికూల ఫలితాలను ఇచ్చారని చెబుతున్నారు. ఎమ్మెల్యే తో అత్యంత సన్నిహితంగా ఉండే సొంత పార్టీ ప్రజాప్రతినిధుల విధానాలే పార్టీని కూకటి వేళ్లతో పెకిలించేలా ఓటర్ల తీర్పు ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గ ప్రజలు వారి సమస్యలపై ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో మాట్లాడాలంటే స్థానిక నాయకులు తల దూర్చడం కూడా ప్రజల్లో వారిపై ఆగ్రహానికి కారణం అయ్యింది. భూముల ఆక్రమణలు, పేదలకు చెందిన ఆస్తులను కబ్జా పెట్టడం వంటి వ్యవహారాలు కూడా పార్టీకి చెడ్డ పేరు తెచ్చాయి. స్థానిక నాయకులు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను వేధించడం వంటి అంశాలు కూడా ఫలితాల పై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. స్థానిక నాయకుల తీరు వల్లే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పొన్నం ప్రభాకర్ కి పట్టం కట్టి, సతీష్ కుమార్ ని ఓడించినట్లు తెలుస్తోంది. నిత్యం భజన చేస్తూ చెవులు కొరికే అనుచరుల మాటలు విని, ప్రజల సమస్యలు గాలికి వదిలేసి, కేవలం శంకుస్థాపనలకే సతీష్ కుమార్ అధికారం పరిమితమైందని నియోజకవర్గ ప్రజల అభిప్రాయం. సతీష్ కుమార్ ఓటమికి, కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లు ఎన్నో కారణాలు ఉన్నాయి. రెండు సార్లు విజయాన్ని కట్టబెట్టిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సతీష్ కుమార్ ను కలవాలంటే మాత్రం తన ఇంటి వద్ద కానీ, ఆఫీసులో కానీ గంటలకు కొద్దిగా వేచి చూడాల్సిందే అంటున్నారు. గ్రామాల్లో ఆయన అనుచరులు, స్థానిక నాయకుల తీరు వల్లే ఆయనకు అపకీర్తిని మూటగట్టి ప్రజలకు పూర్తిగా దూరం చేశాయని చెప్పొచ్చు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితుల పై పోలీసులు చేసిన లాఠీచార్జ్, అక్రమ కేసులు రైతుల బతుకులను ఛిద్రం చేయడం, రైతులను, నిర్వాసితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వంటివి చెప్పొచ్చు. ఈ క్రమంలో మార్పుకే ప్రజలు ఓటు వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని పక్కనపెట్టి మార్పు కోసం అధికశాతం ప్రజలు ఓటు వేసి కాంగ్రెస్ విజయానికి దోహదపడ్డారు.

స్థానిక నాయకుల మాటలు నమ్మి, ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన సతీష్ కుమార్‌గడచిన అసెంబ్లీ ఎన్నికల తో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజవర్గ ప్రజలు పూర్తిగా కాంగ్రెస్ వైపు చూశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి గా పొన్నం ప్రభాకర్ నిత్యం ప్రజల్లోనే ఉంటూ కార్యకర్తలను, పార్టీని కాపాడుకుంటూ సేవలందించడం నేటి ఆయన విజయంలో ప్రధాన పాత్ర పోషించింది. హుస్నాబాద్ లో బీజేపీ ప్రభావం పెద్దగా లేకపోవడం, స్వతంత్ర అభ్యర్థులు ఇతర పార్టీలు అంతగా ప్రభావం చూపకపోవడం సతీష్ కుమార్ పేరు చెప్పుకుంటూ స్థానిక బి ఆర్ ఎస్ శ్రేణులు అణగదొక్కిన కార్యకర్తలంతా అసంతృప్తితో ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ లో చేరి పనిచేయడం కాంగ్రెస్ విజయానికి బాటలు వేసింది. కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు గ్యారంటీలు ప్రజలను బాగా ప్రభావితం చేసింది. ప్రచారంలో సతీష్ కుమార్ తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించకపోవడం, స్థానిక నాయకులు చెప్పిన మాటలే సతీష్ కుమార్ ను నట్టేట ముంచాయి. క్షేత్రస్థాయిలో బి.ఆర్.ఎస్ పార్టీకి వస్తున్న వ్యతిరేకతను సతీష్ కుమార్ పసిగట్టకపోవడం, తన కేడర్ ను పెంచుకుంటూ, కాపాడుకుంటూ వచ్చారే తప్ప, ప్రజల నమ్మకాన్ని కాపాడుకోలేకపోయారు.

# తెలుగు టైటాన్స్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పిన హీరో నాని

హైదరాబాద్,డిసెంబర్6(అక్షరంన్యూస్)

కబడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 10 డిసెంబరు 2న అట్టహాసంగా ప్రారంభమైంది. అహ్మదాబాద్‌లోని ట్రాన్స్‌స్టేడియాలోని ఏకా అరేనా గ్రౌండ్ వేదికగా గుజరాత్ జెయింట్స్ వర్సెస్ తెలుగు టైటాన్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. అయితే దురదృష్టవశాత్తూ ఈ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ ఓటమి పాలైంది. దీంతో అభిమానులు నిరాశకు గురయ్యారు. అయితే ప్రో కబడ్డీ సీజన్‌లో 'తొడ కొట్టేది మనమే.. పడ గొట్టేది మనమే' అంటూ తెలుగు టైటాన్స్ అభిమానులను ఉత్సాహ పరిచారు న్యాచురల్ స్టార్ నాని. ఇదే సందర్భంగా ప్రో కబడీ సీజన్–10లో తెలుగు టైటాన్స్ విజేతగా నిలవాలని కోరుకుంటూ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పాడు. 'బలమే కాదు, వేగం కూడా. ఇదొక ఛాలెంజ్ కాదు, యుద్ధం. మ్యాట్ పై జరిగేది సంగ్రామం. అలాగే ఒక రైడర్ ప్రత్యర్థి వ్యూహాన్ని ఛేదిస్తాడు. అతనే ఎలాంటి డిఫెన్స్‌కైనా దడ పుట్టిస్తాడు. ఈ పీకేఎల్–10 సీజన్‌లో తొడ కొట్టేది మనమే.. ప్రత్యర్థిని పడ గొట్టేది మన తెలుగు టైటాన్సే. డిసెంబర్ 2 నుంచి ప్రతి రోజు రాత్రి 7.30 లకు స్టార్ స్పోర్ట్స్ తెలుగులో ఈ అల్టిమేట్ యాక్షన్ ని మీరు కూడా మిస్ కాకుండా చూడండి. ఇక ఫీల్ గుడ్ మూవీ ఎక్స్‌పీరియెన్స్ కోసమైతే హాయ్ నాన్న డిసెంబర్ 7న థియేటర్లలోకి వస్తున్నాడు. మీరు కూడా హాయ్ చెప్పండి' అని పనిలో పనిగా తన ను కూడా ప్రమోట్ చేసుకున్నాడు నాని. దీనికి సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ తెలుగు తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేసింది. కాగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 వరకు ప్రో కబడ్డీ లీగ్ టోర్నీ జరగనుంది. అహ్మదాబాద్, బెంగళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఢిల్లీ, కోల్‌కతాచ, పంచకుల.. ఇలా మొత్తం 12 నగరాల్లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. కాగా ఈ కబడ్డీ లీగ్ ప్రమోషన్ కోసం పలువురు స్టార్ హీరోలు, హీరోయిన్లు రంగంలోకి దిగుతున్నారు. విక్కీ కౌశల్, తారా సుతారియా, శివ రాజ్ కుమార్, ఇప్పుడు నాని ప్రో కబడ్డీ లీగ్‌లో తమ జట్లకు మద్దతుగా మాట్లాడారు.

# టీ20 సిరీస్ నుంచే రోహిత్ కు టీ20 కెప్టెన్సీ బాధ్యతలు

హైదరాబాద్,డిసెంబర్6(అక్షరంన్యూస్)



ఆస్ట్రేలియాతో ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ని 4–1 తేడాతో గెల్చుకున్న టీమిండియా ఇప్పుడు మరో కఠిన సవాలుకు సిద్ధమైంది. దక్షిణాఫ్రికాతో టెస్టులు, వన్డేలు, టీ20లు ఆడేందుకు సఫారీ పర్యటనకు బయలు దేరింది. ఈ టూర్‌లో ముందుగా టీ20, వన్డే సిరీస్‌లు ఆడనున్న భారత్ ఆ తర్వాత టెస్టు సిరీస్ ఆడనుంది. తొలి రెండు సిరీస్‌లకు జట్టులో యువ ఆటగాళ్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. భవిష్యత్‌లో జరిగే కీలక టోర్నీల దృష్ట్యా జట్టును రూపొందించేందుకు సెలక్షన్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనున్నందున, బలమైన జట్టును నిర్మించే బాధ్యత ఇప్పుడు బోర్డుపై ఉంది. అయితే ఈ మెగా క్రికెట్ టోర్నీలో భారత జట్టును ఎవరు నడిపిస్తారన్న ప్రశ్నకు బీసీసీఐ దగ్గర స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు. నిజానికి వన్డే ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియాను అత్యంత విజయవంతంగా నడిపించిన రోహిత్ శర్మ.. టీ20 ప్రపంచకప్‌లో కూడా జట్టును నడిపించాలని సెలక్షన్ బోర్డులో మెజారిటీ సభ్యులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. ఏడాది కాలంగా టీ20 జట్టుకు దూరంగా ఉన్న రోహిత్ శర్మ కూడా టీ20 ప్రపంచకప్ ఆడటంపై ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. అయితే ఇప్పుడు బయటకు వచ్చిన సమాచారం ప్రకారం.. 2024లో టీ20 వరల్డ్ కప్ ఆడే విషయంలో తన స్థానం ఏమిటో బీసీసీఐకి రోహిత్ చెప్పినట్లు సమాచారం. 2023 ప్రపంచకప్‌లో టీమిండియా ప్రదర్శనను సమీక్షించేందుకు ఇటీవల బీసీసీఐ అధికారులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జట్టు భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమావేశంలో కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంలోనే రోహిత్ శర్మ రాబోయే %ు%20 ప్రపంచ కప్ ఆడటం గురించి బోర్డుతో మాట్లాడాడు. 'మీరు నన్ను %ు%20 ప్రపంచ కప్‌కు ఎంపిక చేయాలనుకుంటే, దాని గురించి ఇప్పుడే చెప్పేయండి' అని అడిగాడు. నివేదిక ప్రకారం, సమావేశంలో పాల్గొన్న అధికారులందరూ, సెలెక్టర్లు మరియు కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా రోహిత్ శర్మకు %ు%20 ప్రపంచ కప్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడబానికి ఏకగ్రీవంగా అంగీకరించారు. దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 సిరీస్ నుంచే రోహిత్ టీమ్ ఇండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాలని సెలక్టర్లు భావించారు. అయితే రోహిత్ కొద్దిరోజులు విరామం కోరినట్లు సమాచారం. ఇక దక్షిణాఫ్రికాతో జరిగే టీ20, వన్డే సిరీస్‌లలో రోహిత్ శర్మ ఆడడం లేదు. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో అతను నేరుగా భారత జట్టు బాధ్యతలు చేపట్టనున్నాడు. రోహిత్ అభ్యర్థన మేరకు సెలెక్టర్లు దక్షిణాఫ్రికాతో జరిగే మూడు టీ20ల సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్సీని అప్పగించారు. వన్డే సిరీస్‌కు కేఎల్ రాహుల్ బాధ్యతలు చేపట్టనున్నాడు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609